



# విజయభాను




విశాఖపట్నం, గురువారం 31-10-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 45 పేజీలు : 12 వెల : 1 రూపాయి



# పంచాయతీ కార్మికులు సమ్మె విజయవంతం

**- రాస్తారోకో నిర్వహించిన కార్మికులు - పోరాటంతోనే సమస్యలు పరిష్కారం - సిఐటియు జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్**

పెద్దాపురం : గత మూడు రోజులుగా ఏపీ గ్రామ పంచాయితీ ఉద్యోగులు మరియు కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె విజయ వంతంగా ముగిసిందని సిఐటియు జిల్లా కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ అన్నారు. ఎమ్.డి.వో కార్యాలయం ఎదుట జరుగుతున్న సమ్మె శిభిరాన్ని ఆయన సందర్శించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న న్యాయ బద్ధమైన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అలాగే పంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు, ఈ ఎస్ ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. పంచాయతీ ఆదాయం తో సంబంధం లేకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం డిమాండ్స్ మీద స్పందించకుండా ఉండడం న్యాయం కాదని అన్నారు. గవర్నమెంట్ పార్ట్ టైం జి ఓ ఎమ్ ఎస్ నెంబర్ 142 ప్రకారం పే స్కేల్ అమలుచేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు మరియు ఉద్యోగులకు చివరి వరకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, కార్మికులను ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో కార్మికులను ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎమ్.డి.వో కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డుపైన మానవహారం, రాస్తారోకో నిర్వహించారు. మరిడమ్మ తల్లి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలం శ్రీను, రాజమండ్రపు రామారావు, గూనూరి రమణ, ఆలీ, క ృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, మండల కార్యదర్శి మాగాపు నాగు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కేదారి నాగులు సమ్మెకు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్, వై.నరసింహమూర్తి, చిట్టిబాబు, నాగేశ్వరరావు, వీరబాబు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.




## శారాదాపీఠాధిపతి జన్మదిన వేడుకులను జయప్రదం చేయండి

**నాయకులకు, కార్యకర్తలకు పైలా పిలుపు**



పరవాడ: నేడు జరగబోయే శారాదా పీఠాదిపతి స్వరూపా నందసరస్వతీ జన్మదిన వేడుకు లకు మండలములో గల నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతము చేయాలని వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువాసురావు కోరారు.బుధవారము అయన విజయ భాను ప్రతినిధితో మాట్లడుతూ నేడుజరగబోయే శారదాపీఠాదిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతి మహాస్వామిజీ జన్మదిన వేడుకలకను భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి భారి ఎత్తున పరవాడ మండలంలో గలనాయకులు, కార్యకర్తలు అదికసంఖ్యలో పోల్గోనీ విజయవంతము చేయాలనీ శ్రీనువాసురావు కోరారు.

## ఆటో బైకు ఢీకొన్న సంఘటనలో
# ఇద్దరు మృతి, ఆరుగురి పరిస్థితి విషమం



నాతవరం : నర్సీపట్నం తుని రోడ్‌లో నాతవరం మండలం ఎం.బెన్నవారం గ్రామానికి నర్సీపట్నం మండలం మొండికండి జంక్షన్ మధ్యలో ఆటో బైక్ ఢీకొన్నాయి. ఈ సంఘటనకు సంబం ధించి నాతవరం పోలీసులు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గునుపూడి కి చెందిన గిడుతూరు దుర్గాప్రసాద్(23) తన సొంత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై నర్సీపట్నం వైపు వెళుతుండగా ముందు వెళ్తున్న వాహనాన్ని తప్పించబోతుండగా నర్సీపట్నం నుంచి వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న రోలుగుంట మండలం బుచ్చింపేట గ్రామానికి చెందిన ద్వారపూడి వరలక్ష్మి(45)కి తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నర్సీపట్నం తరలించామని చెప్పారు. సిఐ అప్పలనాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రమాద స్థలం వద్ద ట్రాఫిక్ నిలిచిపోవడంతో దగ్గరుండి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## నవంబర్ 3వతేదీన
# శంకరమఠంలో వేదసభ

విశాఖపట్నం : శ్రీ ముష్టి పురుషోత్తమావధాని వేద శాస్త్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 3వతేదీ ఆదివారం సాయంత్రం 4 గంట లకు ద్వారకానగర్ శంకరమఠంలో లోక కల్యాణార్థం విశ్వ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వార్ల మంగళా శాసనములతో వేదసభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించ దలిచాము. ఈ వేదసభలో చతుర్వేద పారాయణం నిర్వహించ బడుతుంది. ఈ వేదసభ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవ స్థానములు హైయ్యర్ వేదిక స్టడీస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆకెళ్ళ విభీషణ శర్మ మరియు వీరితో పాటు సభాధ్యక్షులుగా డా.చిర్రావూరి శ్రీరామ శర్మ, ప్రత్యేక ఆహ్వానితులుగా అన్నవరం దేవస్థానం పండి తులు శ్రీ కపిలవాయ రామశాస్త్రి సోమయాజులు, సికింద్రాబాద్‌కు చెందిన దెందుకూరి వెంకట సత్యనారాయణ సోమయాజులు హాజరై వేద వైభవాన్ని విశ్లేషిస్తారు. సభా కార్యక్రమంలో ఉపన్యాసకులుగా డా.విశ్వనాథ గోపాలశాస్త్రి, మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి, వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, అక్కుభట్ల శర్మ, దువ్వూరి సర్వేశ్వర ఘనాపాటి, సంస్థ గౌరవాధ్యక్షులు లంకా జగన్నాథంలు పాల్గొంటున్నారు. సుమారు వందమందికి పైగా వివిధ ప్రాంతాలకు చెందని వేద పండితులు ఘనాపాటిలు పాల్గొని సామూహికంగా వేద పారాయణం చేస్తారు. కావున విశాఖవాసులెల్లరూ పై కార్యక్రమంలో పాల్గొని వేదమాత గాయత్రీదేవి ఆశీస్సులను పొంది వేదసభ ఆధ్యాత్మిక ఉత్సవాన్ని జయప్రదం చేయమని ఎం.వి.రాజశేఖర్ కోరారు.

# ప్రజా సమస్యలు తక్షణ చర్యలపై ఏడీవో మల్లిబాబు



పెద్దాపురం : రాష్ట్ర ముఖ్య మంత్రి జగ న్మోహన్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రవేశ పెట్టిన 'స్పందన'కు పెద్దాపురం ఆర్డీవో ఎస్.మల్లి బాబు తీసకుంటున్న తక్షణ చర్యల పట్ల, ప్రతి సోమవారం కార్యాలయానికి, అర్జీ దారులు అధిక సంఖ్యలో వస్తు న్నారు. డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి వచ్చిన అర్జీలను పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కార మార్గం అర్జీ దారుడికి వివరించి, సమస్యను సంబంధిత అధికారులకు చేరే విధంగా తక్షణ చర్యలు తీసు కుంటున్నారు. అదేవిధంగా రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, అగ్రికల్చర్, పంచాయితీరాజ్, విద్య, వైద్యం మొదలగు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, ప్రజా సమస్యల పరిష్కారానికి వచ్చిన అర్జీల సంబంధిత శృఖల అధికారులకు చేరే విధంగా ఆర్డీవో మల్లిబాబు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ కార్యా లయాల చుట్టూ, పలుమార్లు తిరగ కుండా తక్షణ చర్యలు తీసుకోవడానికి అందుబాటులో ఉన్న వివిధ శాఖల అధికారులను కార్యాలయానికి పిలిపించి, తక్షణ చర్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో 'స్పందన'కు ప్రజలు, అర్జీదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రతీ సోమవారం 'స్పందన'కు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. దీనివలన పెద్దాపురం ఆర్డీవో మల్లిబాబు నిర్వహిస్తున్న 'స్పందన'కు ప్రజల నుండి విశేష స్పందన రావడం గమనించ దగినదని అంటున్నారు.

# గత ప్రభుత్వము భూసేకరణ పేరుతో భూములను లాక్కోవటము సరికాదు

**ట్రైజంక్షన్ భూబాధితుల సంఘం పెదముషిడివాడ**



పరవాడ : పరవాడ, సబ్బవరము, గాజువాక మండలాల్లో గల పెదముషిడివాడ, గంగవరము, నంగినారపాడు, ఈ.మర్రిపాలెం గ్రామల్లో గల రెవిన్యూపరిధిలో 1500 ఎకరాల భూములను గత ప్రభుత్వము సాటిలెట్ టౌన్ షిఫ్ పేరుతో భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ భూముల్లో సన్నకారు రైతులు, పేదలు సుమారు 50ఏళ్ళుగా పంటలు వేసుకొని జీవిస్తున్నారు.ఈరైతులుకు ఈ భూమిలు తప్ప వేరే అదారము లేదు.ఈవిషయముపై తమకు న్యాయం చేయమని బుధవారము అనకాపల్లి ఎంపి బీశెట్టి సత్యవతమ్మకు పెదముషిడివాడ వైసిపినాయకులు ఎమ్ .వినోద్ కుమార్ అద్వర్యంలో వినతిపత్రము అందజేసారు. ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డీ పాదయాత్రలో ట్రైజంక్షన్ భూబాదితుల సంఘం కలిసామని వినోద్ కుమార్ తెలిపారు. మా భూమిల్లో టౌన్ షిఫ్ పేరుతో పిసిసిపేరుతో ప్రైవేట్ వారికీ అప్పగించే ప్రయత్నాలు చేయరాదు అని కోరారు. పైన తెలిపిన గ్రామాలుకు న్యాయం చేయాలని ఎంపి బి.సత్యవతిమ్మనుకోరారు. ఈ కార్యక్రమంలో సింహాచలం, నాయుడు, కుమారి, దేవుడుమ్మ, అప్పారావు, రాజు, ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్టన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి



దేవరాపల్లి : విద్యా రంగంలో బాలక ృష్టన్ కమిటీ సిపార్సుల్ని వెంటనే అమలు చేయాలని, అమ్మఒడి పధకాన్ని ప్రభుత్వ విద్యాకే పరిమితం చేయాలని దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు, దళిత రత్న పాల్తేటి పెంటా రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రం దేవరాపల్లి లో బుధవారం దళిత సేన కార్య కర్తల సమావేశం జరి గింది. ఈ సందర్బంగా ఆయన మట్లా డుతూ రాష్టం లో బాలక ృష్టన్ కమిటీ సిపార్సులను అమలు చేయగలిగితే మన రాష్టం కూడా కేరళను మించి విద్యా రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యాపారం నియంత్రించే విధానాన్ని తీసుకురావడం హర్షణీయం అన్నారు. దేశంలోనే మన రాష్టం ఆదర్శంగా నిలిచేలా పాలన అందిస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట బి సి సంఘాల మహిళా అధ్యక్షురాలు నెక్కళ్ళు నాగమణి, దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లమాల అప్పారావు, కాకర శ్రీను, పుచ్చ కామేశ్వరరావు, బంగారి సత్య వాణి తదితరులు పాల్గొన్నారు.


## మధ్యాహ్న భోజన పథకం పనిచేసే
# దినసరి కార్మికులకు వేతనాలు ఇవ్వాలి



అనంతగిరి : అరకు లోయ నియోజకవర్గం హుకుంపేట, మండలం లోనిమధ్యాహ్న భోజన పథకం నిమిత్తం పనిచేసే దినసరి కార్మికులకు జీతాలు/బిల్లులుచెల్లించాలి-సీఐటీయుూ డిమాండ్ చేస్తూ హుకుంపేట మండలం అనంత గిరి స్కూల్‌లో మధ్యాహ్న భోజనం వండు తున్న(మిడ్ డే మీల్స్ )వర్కర్స్ జీతాలు, బిల్లులు వెంటనే చెల్లిం చాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎండిఎం వర్కర్స్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయ కులు కొర్ర సోమరన్న ఎండిఎం వర్కర్-కామయ్య పేట అప్‌స్కూల్ ఎస్.కొండలరావు మాట్లాడుతూ ఫిబ్రవరి నుండి ఇప్పటి వరకు తొమ్మిది నెలలు బిల్లులు,జీతాలు అందక పోవటంతో ఎండిఎం వర్కర్స్ అప్పులు చేసి స్కూల్ పిల్లల కు వంట చేసి పెడుతున్నారని ,అరువు ఇచ్చిన దుకాణ దారులు సొమ్ము చెల్లించాలని అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత టీడీపీ ప్రభుత్వం మోసం చేసి నట్లే ,ఇప్పుడు వైసీపీ జగన్ ప్రభుత్వం కార్మికుల కు మోసం చేస్తోందని అన్నారు. ఇక నైన పెంచిన రూ.3వేలు ఇవ్వాలని లేకుంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఎం వర్కర్స్ తురె మచ్చమ్మ (మొట్టు జోరే) సాగరి క్రిష్ణా రావు (పాత కోట-పనసపుట్టు) వంతాల అర్జున్ (డూరు వీధి) కొర్ర లక్ష్మణ్ దొర (కొత్తూరు) తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలి

**రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించిన జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్**



విశాఖ సిటీః పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు తీర్చాలని కోరుతూ విశాఖ వచ్చిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని కలిసి జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రాన్ని అందించారు. బుధవారం విజయసాయిరెడ్డిని కలిసిన జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వావిలాపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎప్పటి నుంచో పరిష్కారం కాని తమ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించాలని కోరారు. అనంతరం గ్రాంట్లు, సాధారణ పద్దులు కింద వివిధ బిల్లులు చెల్లింపులు జరపాలని కోరారు. సుమారు 300 కోట్లు పైగా చెల్లింపులు తమకు జరపాలని, జిఎస్‌టి అమలు చేసినప్పటి నుంచి నేటి వరకూ తమకు రాని బిల్లులు ఇప్పటికైనా చెల్లించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ జివిఎంసి కమిషనర్‌తో మాట్లాడి మీ సమస్యలపై మాట్లాడి చెల్లింపులు జరిపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విజయసాయిరెడ్డిని కలిసిన వారిలో జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వావిలాపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గొంప చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు పి.ఎస్. ప్రసాద్, మరియు సభ్యులు అశ్వని కుమార్, పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## నవంబర్ 1న విశాలాంధ్ర పుస్తక మహోత్సవం



విశాఖపట్నం: నగరంలో ప్రతి ఎటా నిర్వహిస్తున్న విశాలాంధ్ర పుస్తక మహోత్సవాన్ని నవంబర్ 1వ తేదీన ఘనంగా ప్రారంభిస్తున్నట్లు విశాలాంధ్ర బుక్‌హౌస్ విశాఖ మేనేజర్ పి.ఏ. రాజు తెలిపారు. ఈ సమావేశంలో విశాలాంధ్ర సంస్థ ప్రతినిధులు రాము, రాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ ఋణాల దరఖాస్తు గడువు పొడిగింపు

శ్రీకాకుళం : వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం అందజేసే సబ్సిడీ ఋణాల కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునే గడువు నవంబర్ 10వతేది వరకు ప్రభుత్వము వారు పొడిగించినట్లు వైస్ చైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్ తెలియజేశారు.

# పాఠశాల అగ్నిప్రమాదంపై సిఆర్‌పిఎఫ్ ఆరా



విశాఖపట్నం : డాబాగార్డెన్స్ శారదాస్ట్రీట్‌లో ఉన్న సాయిదీప్తి హైస్కూలులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంపై చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్య క్షుడు డాక్టర్ గొండు సీతారాం నేతృత్వంలోని నిజ నిర్ధారణ కమిటీ బుధవారం ప్రమాదం జరిగిన పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారు. నిజనిర్ధారణ కమిటీ సభ్యులుగా ఫోరం న్యూరో సైకియాట్రి విభాగం జిల్లా అధ్యక్షుడు డా.బి.రమేష్ బాబు, జోన్-1 అధ్యక్షుడు డా.బొడ్డేపల్లి సురేష్, రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు బి.శకుంతల తదితరులు పాఠశాలలో కలియ తిరుగుతూ మొత్తం ప్రమాదంపైన విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం మాట్లాడుతూ సాయిదీప్తి హై స్కూలులో విద్యార్థుల హక్కులకు పూర్తిగా విఘాతం కలుగుతున్న వాస్తవం బహిర్గతం అవ్వడం బాధాకరమన్నారు. అనుమతులు లేకుండా భవన నిర్మాణం, వెలుతురు లేకపోవడం, ఇరుకు గదుల్లో పిల్లలను సదుపాయాల లేమితో ఇబ్బందికర పరి స్థితుల్లో కూర్చొబెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్న మాట వాస్తవమే నన్నారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు మంటలను ఆర్పే ప్రయత్నాలకు పిల్లలను ఉపయోగించడం నేరమన్నారు. ప్రమాదం భారీస్థాయిలో జరగకపోవడం వల్ల పిల్లలకు నష్టతీవ్రత స్వల్పంగా వుందన్నారు. అదే పెద్దస్థాయిలో జరిగివుంటే పదులు సంఖ్యలో ప్రాణాలు క్షణాల్లో బూడిద అయ్యేవన్నారు. పాఠశాల నిర్లక్ష్యం అనుమతుల లేమిపై విద్యాశాఖమంత్రితో పాటు జిల్లా కలెక్టర్, ఇతర విద్యాశాఖాధికారులకు నివేదిక రూపంలో త్వరలోనే అందించి బాలల పక్షాన నిలబడతామన్నారు.





# విజయభాను




విశాఖపట్నం, గురువారం 31-10-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 45 పేజీలు : 12 వెల : 1 రూపాయి




## ఏపీ కేబినెట్‌లో కీలక నిర్ణయాలు



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

వచ్చే జనవరి 26వ తేదీ నుంచి అమల్లోకి తీసుకురానున్న ప్రతిష్టాత్మకమైన అమ్మ ఒడి పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను రాష్ట్ర రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని నాని మీడియాకు తెలిపారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు అమ్మ ఒడి పథకం వర్తింపజేయనున్నట్టు మంత్రి వెల్లడించారు. ఈ పథకం కింద ఏటా రూ.15 వేలు ఇవ్వనున్నట్టు తెలిపారు.

రెట్టింపు పోషకాహారం అందించే పైలట్ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 77 మండలాల్ల రూ.90 కోట్లతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్టు చెప్పారు. ఆయన తెలిపిన వివరాలు..

మాల, మాదిగ, రెల్లి.. ఇతర కులాల ప్రత్యేక కార్పొరేష్ల ఏర్పాటు ఆమోదం.

గ్రామీణ నియోజకవర్గాల్లో వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌ల ఏర్పాటుకు ఆమోదం.

147 నియోజకవర్గాల్లో వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌లు ఏర్పాటు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ల్యాబ్‌లో పరీక్షించి ఇవ్వాలని నిర్ణయం.

కోస్తా జిల్లాలోని 46 నియోజకవర్గాల్లో ఆక్వా ల్యాబ్‌లు ఏర్పాటుకు ఆమోదం.

హజ్ జెరూసలేం యాత్రికులకు ఆర్థిక సాయం పెంపునకు ఆమోదం.

దేవాలయాల ట్రస్ట్ బోర్డుల ఏర్పాటు చట్ట సవరణ బిల్లుకు ఆమోదం.

వివిధ రంగాల్లోని ప్రతిభావంతులకు వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు.

అవార్డుతోపాటు రూ.10 లక్షల బహుమతి.

కృష్ణా-గోదావరి కాల్వల క్లీనింగ్ కమిషన్ ఏర్పాటు.

ఇసుక కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయం.

రోబో శాండ్ తయారీ యంత్రాల కొనుగోలుకు తక్కువ వడ్డీ రుణాలు.

అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇల్లు కట్టుకున్నవారికి రెగ్యులరైజేషన్.

100 చదరపు గజాల్లో ఇంటి నిర్మాణం ఉంటే ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ 100 నుంచి 300 చదరపు గజాల వరకు మార్కెట్ ధరకే రిజిస్ట్రేషన్ హోంశాఖలో అదనపు పోస్టుల భర్తీకీ ఆమోదం.

రూ.20 వేల లోపు అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులకు డబ్బు చెల్లింపునకు నిర్ణయం. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధికి నిర్ణయం. మత్స్యకారులకు ఆర్థిక సాయం, డీజిల్‌పై సబ్సిడీ పెంపుపై నిర్ణయం

న్యాయవాద సంక్షేమ నిధిపై చట్టంలో మార్పులకు నిర్ణయం.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు ఆర్థిక సాయం.

కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నెలకు రూ. 5 వేలు ఇవ్వాలని నిర్ణయం

. పారిశుద్ధ్య కార్మికుల వేతనం రూ.8 వేల నుంచి రూ.16 వేలకు పెంపు.

జగ్గయ్యపేట మండలం జయంతిపురంలో బాలకృష్ణ వియ్యంకుడికి కేటాయించిన 498.3 ఎకరాల భూకేటాయింపు రద్దు.

విశాఖలో లులు గ్రూపన్‌కు కేటాయించిన 13.6 ఎకరాలు రద్దు.

## దేశం నుంచి 2025 నాటికల్లా టీబీని తరిమేద్దాం - ఉపరాష్ట్రపతి




హైదరాబాద్: భారత దేశం నుంచి 2025 కల్లా క్షయ (టీబీ)వ్యాధిని నిర్మూలించడాన్ని లక్ష్యంగా నిర్దేశించుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలకు ప్రైవేట్‌రంగంతో పాటు ప్రజలు కలిసి రావాల్సిన అవసరం ఉంద న్నారు. పోలియో నిర్మూలనలో విజయం సాధించినట్టుగానే క్షయ వ్యాధిపైనా లక్ష్యాలు పెట్టుకుని మరీ పోరాటాన్ని చేయాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. బుధవారం హెచ్ఐసిసిలో జరిగిన ఇంటర్నేషనల్ యూనియన్ అగెనెస్ట్ ట్యూబర్‌కులోసిస్, లంగ్ డిసీజెస్ (ఐయూఏటీబీఎల్‌డి) ఆధర్యంలో నాలుగు రోజుల పాటు జరగనున్న ఊపిరి తిత్తుల ఆరోగ్యంపై అంతర్జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఉపరాష్ట్రపతి ప్రసంగిస్తూ 2018లో ప్రపంచ వ్యాప్తంగా నమోదైన మరణాల్లో 10శాతం టీబీ వ్యాధిగ్రస్తులేనని పేర్కొన్నారు. శరీరంలో వ్యాధినిరోధక శక్తి తగ్గుతుండడమే దీనికి ప్రధాన కారణమని అన్నారు.

టీబీ హారేగా, దేశ్ జీతేగా లాంటి ఉద్యమాల్లో పాలు పంచుకుంటూ క్షయ వ్యాధి గ్రస్తులకు తక్కువ ధరల్లోనే సరైన వైద్యం అందించాలని ప్రైవేట్ రంగానికి ఉపరాష్ట్రపతి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా నిర్ధేశించుకున్న లక్ష్యాల కంటే ముందే వచ్చే ఐదేళ్లలోనే టీబీపై భారత్ విజయం సాధించం లక్ష్యంగా పనిచేయాలన్నారు. క్షయతోపాటు ఇతర ఊపిరి తిత్తుల వ్యాధుల ప్రభావాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికనచర్యలు చేపడుతోందని అన్నారు. 2025 కల్లా ఈ మహమ్మారిని పారదోలాలని, ప్రధాన మంత్రి మోదీ సంకల్పించారని పేర్కొన్నారు. పేదరికం, జనాభా పెరగడం, జీవనశైలిలో మార్పుల కారణంగా సంక్రమిస్తున్న మదుమేహం తదితర వ్యాధులు క్షయవ్యాధి విస్తరణకు మూలకారణాలని అన్నారు. ముందుగా ఇలాంటి వ్యాధుల నిర్మూలనకు కృషి చేయడం ద్వారా టీబీని నియంత్రించే అవకాశం ఉందని ఉపరాష్ట్రపతి తెలిపారు.

రివైజ్డ్ నేషనల్ టీబీ కంట్రోల్ ప్రోగ్రామ్ కార్యక్రమం ద్వారా భారత్‌లో టీబీ వ్యాధిగ్రస్తుల రేటు 1.7 శాతానికి తగ్గిందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. మరింతగా తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు, ప్రైవేట్ రంగం సంయుక్తంగా పనిచేస్తూ క్షయ వ్యాధి గ్రస్తులకు సరైన వైద్యం తక్కువ ధరల్లోనే అందేలా చొరవ తీసుకోవాలని చెప్పారు. కేన్సర్, మధుమేహం, గుండెపోటు వంటి సంక్రమిత వ్యాధుల కారణంగా ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని అన్నారు. ఆయుష్మాన్‌భారత్ ఈ దిశగా కేంద్రం చేపట్టిన చక్కని కార్యక్రమని ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. ఈ పథకం ద్వారా 10 కోట్ల కుటుంబాలకు సమగ్రమైన వైద్య బీమా అందుబాటులోకి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర వైద్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి అశ్వినీకుమార్‌చౌబే, తెలంగాణ వైద్యశాఖ మంత్రి ఈటల రాజేందర్, ఐయూఏటీబీఎల్‌డి అధ్యక్షుడు డాక్టర్ జెరెమియ్యా, ఉపాధ్యక్షుడు లూయిస్‌కాస్ట్రో, టీఎఫ్‌సీసీఐ అ%ధ్యక్షుడు వెంకటేశ్వర్లు, 130 దేశాల నుంచి వచ్చిన 400 మంది వైద్యులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి డాక్టర్లు పాల్గొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం

### రసాయనాలతో కాలుష్యం

మనిషి ఆరోగ్యం కోసం, మనుగడ కోసం ఆహారం తీసుకుంటాడు. ఆ తీసుకునే ఆహారమే విషతుల్యమైతే.. ఆరోగ్యమే కాదు, మనుగడకే ముప్పు ఏర్పడుతున్నది. పుష్టిగా ఎదుగటం కోసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం తీసుకుంట్నున ఆహార పదార్థాలే విషతుల్యమైతే ఆరోగ్యం అటకెక్కి, చావుకు దగ్గరవుతారు. సరిగ్గా ఇప్పుడు దేశంలో ఇదే జరుగుతున్నదని మిలీనియం సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఫౌండేషన్ (ఎస్డీజీఎస్), థాట్ ఆర్బిటేజ్ అనే అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. భారత్‌లో ఆహారం, నీటి కాలుష్యంతో పడే ఆర్థిక భారం పేరుతో విడుదల చేసిన నివేదికలో మనం రోజూ తీసుకునే ఆహారం, తాగే నీరుతోనే ఎక్కువ రోగాలు వస్తున్నాయని తమ అధ్యయనంలో తేల్చిచెప్పాయి. గ్రామీణ ప్రాంతాలు మొదలు, నగరాల దాకా ప్రజల ఆహార అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే రోగాలు వస్తున్నాయని తెలుపటం గమనార్హం. మరోవైపు తాగునీరు హానికరమైన పదార్థాలతో కలుషితమైపోవటం కారణంగా మరింత ఎక్కువగా వ్యాధులు వస్తున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ కారణంగా ప్రజలు ఆరోగ్యం కోసం పెడుతున్న ఖర్చు నానాటికీ పెరిగిపోతున్నది. ఎస్డీజీఎస్ అధ్యయనం ప్రకారం కలుషిత ఆహారంతో వచ్చిన జబ్బులు నయం చేసుకోవటానికి 2016-17 సంవత్సరంలో సుమారు 33 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తేలింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2022 నాటికి 9.50 లక్షల కోట్ల రూపాయలు దవాఖానలకే పెట్టాల్సి వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామ గ్రామానికి రక్షిత మంచినీరు అందించే కార్యక్రమం ప్రజారోగ్యానికి ఎంతో ఊతమిచ్చేదే. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించటంతో పాటు ఆహారకల్తీని అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. వంటలకు ఉపయోగించే నూనెలతో పాటు, పసుపు, అల్లం. పప్పు, కారం, ఉప్పు లాంటి అత్యవసర పదార్థాల కల్తీని నిరోధించాలి. ప్రభుత్వ వ్యవస్థలు సమన్వయంతో కదిలి ఆహార కల్తీని అరికట్టాలి. మొత్తంగా చూస్తే మనిషి సాధిస్తున్న ఆధునికాభివృద్ధి మూలంగా మరింతగా సమస్యల విష వలయంలో చిక్కుకుపోతున్నాడు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఆధునికాభివృద్ధి, జీవన విధానమే అంతులేని సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఆహార పంటల దిగుబడి కోసం, కూరగాయలు,ఆకుకూరల పంటలను చీడపీడల నుంచి సంరక్షించుకునేందుకు రైతులు విచక్షణా రహితంగా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఈ క్రిమిసంహారక మందులు, రసాయన ఎరువులతో ఉత్పత్తి అవుతున్న ఆహార పదార్థాలన్నీ కలుషి తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరా ల్లో వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించినప్పుడు అంతర్గతంగా కూరగాయాల్లో, వాటిపైన కూడా ప్రమాదకర స్థాయిలో హానికరమైన రసాయనాల అవశేషాలున్నట్లు జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) తెలిపింది. మార్కెట్లో దొరుకుతున్న 15 రకాల కూర గాయలపై హానికరమైన రసాయనాలున్నట్లు గుర్తించారు. ఇలాంటి విషతుల్యమైన ఆహార పదార్థాలను తీసుకోవటం వల్ల మనిషి ఆరోగ్యం పుంజుకునే బదులు మరింతగా కృషించిపోతున్నది. అనేకరకాల చర్మవ్యాధులు, శ్వాస సంబంధ వ్యాధులతోపాటు ప్రాణాంతకమైన క్యాన్సర్ లాంటి రోగాలు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి గ్రామాలతో పోలిస్తే నగరాల్లోనే తీవ్రంగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలకు సమీప ప్రాంతాల్లో కాలుష్య జలాలను పంటల సాగుకు వినియోగించటం కూడా ప్రధాన సమస్యగా మారుతున్నది. మరోవైపు ఆహారాన్ని ఉత్పత్తి చేసే సంస్థలు కనీస నిబంధనలు, పరిశుభ్రతను పాటించకపోవటం ప్రధాన సమస్యగా ఉంటున్నది. విశాలభారత దేశంలో గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తి సంస్థలు 39 వేల పైచిలుకు మాత్రమే ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనధికారికంగా ఏ ప్రమాణాలు పాటించని ఆహారోత్పత్తి సంస్థలు 23 లక్షలకు పైచిలుకు ఉన్నాయి. మరోవైపు అక్రమ లాభార్జనకు కల్తీ ఆహార పదార్థాలను తయారు చేయటం పెద్దఎత్తున సాగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోంచే ఇవ్వాళ ప్రతి ముగ్గురిలో ఒకరు వ్యాధిగ్రస్తుడై ఉంటున్నాడు. దేశంలో ఇప్పటికీ రక్షిత మంచి నీరుకు నోచుకోని ప్రజలు కోట్లాదిగా ఉన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని విజయసాయిరెడ్డి హామీ




విశాఖ సిటీః విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్ల సాలీన 2వేల కోట్లు విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టపోతుందని, దేశంలో ఇతర అన్ని స్టీల్‌ప్లాంట్‌లకు సొంత గనులున్నాయని, ఒక విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రమే సొంత గనులు లేవని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ చేయాలనే దుర్దుదేశంతోనే సొంతగనులు విశాఖ స్టీల్‌కు ఇవ్వలేదని సిఐటియు ప్రతినిధి వర్గం విజయసాయి రెడ్డికి తెలియజేసింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ సొంత గనులు విషయమై విజయసాయిరెడ్డి, సిపిఎం నాయకులు గతంలో అనేక సార్లు పార్లమెంట్‌లో లేవనెత్తారు. కాని కేంద్ర ప్రభుత్వం నేటికి కూడా సొంత గనులు కేటాయించనందు వల్ల సమస్య తీవ్రంగా మారింది. ఈ విషయంపై కేంద్ర స్టీల్ మంత్రితో సమావేశం వేయిస్తామని, స్టీల్ యూనియన్ నాయకులతో కూడా చర్చిస్తామని తెలియజేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తామని విజయసాయిరెడ్డి సిఐటియు ప్రతినిధి వర్గానికి హామీ నిచ్చారు. త్వరలో ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేయించి తెలియజేస్తామన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద దక్షిణ కొరియాకు చెందిన పోస్కో కంపెనీకి భూములను కేటాయించడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం సుముఖంగా ఉందని ప్రధానమంత్రి తెల్పినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. దీనిని కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయని సిఐటియు ప్రతినిధివర్గం తెలియజేసింది. పోస్కో కంపెనీ సొంతగా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనుకుంటే కడపలో ఏర్పాటు చేయడం మంచిదని ప్రతినిధివర్గం సూచించింది. విజయసాయిరెడ్డి పోస్కోను వ్యతిరేకించడంపై అంగీకరిస్తూ కాలుష్య ప్రభావం కూడా చాలా తీవ్రతరం అవుతుందని పోస్కోను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాస్తానని తెలియజేశారు.

స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, యూనియన్ అధ్యక్షులు జె.అయోధ్యరామ్, ప్రధాన కార్యదర్శి వై.టి.దాస్, మహేష్, కె.సత్యన్నారాయణ గార్లు విజయ సాయిరెడ్డిని కలిసిన వారిలో వున్నారు.

## ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి ( అక్టోబర్ 31 )



1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని కరాంసాద్ లో ఒక రైతు కుటుంబంలో వల్లభాయి పటేల్ జన్మించారు. వీరి తల్లిదండ్రులు లాడ్ భాయి, జువేలి భాయి పటేల్. మెట్రిక్ లేషన్ తరువాత ఇంగ్లాండ్ వెళ్లి చదువుకోవాలని కోరిక ఉన్నా ఆర్థిక ఇబ్బందుల కారణంగా వెళ్లలేక డిస్ట్రిక్ ప్లీడర్ పరీక్ష పాసయి లాయర్ గా కొంతకాలం ప్రాక్టీసు చేశారు. తన 16వ ఏటా పటేల్ కి వివాహం జరిగింది. 1908లో భార్య మరణించగా వీరు మరొక వివాహం చేసుకోలేదు. 1910లో లండన్ లోని మిడిల్ ట న్ లో బారిస్టార్ చదువు కోవడానికి వెళ్లారు. తిరిగి 1913 లో ఇండియా తిరిగి వచ్చారు. అహ్మదాబాద్ లో తన ప్రాక్టీసు ను ప్రారంభించిన పటేల్ అతి తక్కువ కాలంలో సుప్రసిద్ధులుగా పెరు తెచ్చుకున్నారు. 1914లో సత్యాగ్రహం గాంధీజీ సిద్ధాంతాల పట్ల ప్రభావితులై పటేల్ స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ తో తనకు ఎక్కువ ఇష్టమైన పాశ్చాత్యులు పద్ధతిలో వస్త్ర ధోరణి ని పటేల్ పూర్తిగా త్యజించి భారతీయ సాంప్రదాయ దుస్తులైన కుర్తా, ధోతి లను ధరించడం మొదలుపెట్టారు. గాంధీజీ అహింసా సిద్ధాంతాల పట్ల మొదట్లో తనకు నమ్మకం లేకపోయినా చివరి వరకు గాంధీ వెంటే ఉన్నారు. గాంధీ, నెహ్రూ వంటి నాయకులతో సిద్ధాంతం పర బేధాభిప్రాయం ఉన్నప్పటికీ స్వాతంత్ర్యం సముపార్జనే ఏకైక లక్ష్యంగా పటేల్ వారితో కలిసి నడిచారు. 1930లో ఉప్పుసత్యాగ్రహం సమయంలో మూడు నెలల పాటు తరువాత 1934 లో, 1940 లో, ఆగస్ట్ 1942లో, జూన్ 1945లోనూ పటేల్ జైలు జీవితాన్ని గడిపారు. 1917లో అహ్మదాబాద్ మున్సిపల్ లో కమిషనర్ గా ఎన్నికయిన తొలి భారతీయుడుగా పటేల్ చరిత్ర సృష్టించారు. 1928లో బార్డోలి ఉద్యమంలో పాల్గొన్నారు. బార్డోలి ప్రాంతంలో బొంబాయి ప్రభుత్వం భూమి శిస్తు విపరీతంగా పెంచింది. పన్ను కట్టని వాళ్ళు ఆస్తులు జప్తు చేయడం ప్రారంభించారు ఆంగ్లేయ ప్రభుత్వం. రైతులు పటేల్ ను నాయకునిగా ఎన్నుకున్నారు. పటేల్ బార్డోలి సమస్య దేశ సమస్యగా మార్చి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. ప్రభుత్వం దిగివచ్చి శిస్తు ను తగ్గించింది. బార్డోలి విజయం పటేల్ విజయంగా భావించి మహాత్మాగాంధీ పటేల్ ను సర్దార్ అని సంభోదించారు. అప్పటినుంచి ఆయన సర్దార్ వల్లభాయి పటేల్ అయ్యారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా గుజరాత్ లో విద్యాపీఠాన్ని స్థాపించారు. 1931లో కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షునిగా ఎన్నికైనారు. రాజ్యాంగ పరిషత్ సీనియర్ సభ్యుడిగా, ప్రాథమిక హక్కుల కమిటీ అధ్యక్షుడిగా భాద్యతలు నిర్వర్తించారు. అన్ని సమయాల్లో మెథస్సుతో పనులు కావు. బాల ప్రయోగం తోడైతే విజయాలు వెంటనే చేకూరుతాయని నమ్మిన వ్యక్తి పటేల్. నిజాం ప్రభువును తనదైన శైలిలో ఒప్పించి, నిజాం సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయించిన ఘనత కూడా సర్దార్ పటేల్ దే. 565 దేశీయ సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసిన కార్య శూరుడు. 1947 స్వాతంత్ర్యం భారతదేశానికి మొట్టమొదటి ఉప ప్రధాని, హోమ్ శాఖామంత్రిగా పనిచేసారు. పటేల్ ఉక్కు మనిషి ఇండియన్ బిస్మార్క్ అనే బిరుదులున్నాయి. 1950 డిసెంబర్ 15న పటేల్ మరణించారు. ఈయన మరణానంతరం 1991లో భారతరత్న ప్రకటించబడింది.

## భిక్షాటనలో పంచాయతీ కార్మికులు



అరకులోయః సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి వేతనం చెల్లించాలి తక్షణమే 132, 142 జీవోలో అంశాలను అమలు పరచాలని అరకులోయ మేజర్ పంచాయతీ పెదాలబుడు పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు సమ్మె బాట పట్టారు. ఎన్నాళ్ళీ ఈ వేదన చాలీచాలని వేతానాలతో కుటుంబంతో కాలం గడిపేదని ఆవేదనతో పంచాయతీ కార్యాలయం ఎదుట కంట తడి పెట్టారు. ఏళ్లతరబడి పని చేస్తున్న కనీసం ప్రభుత్వం గుర్తించడం లేదు. విధిలో ఉన్నప్పుడు కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగిన, అనారోగ్య పరిస్తితి ఏర్పడినప్పుడు కనీసం ఎవారు పట్టించుకోవడం లేదని కార్మికులు ఆవేదనతో రగిలి పోతున్నారు. తమకు ఏమైన జరగరానిది జరిగితే తమ కుటుంబం పరిస్థతి ఏమిటి అంటున్నారు. ఈపీఎఫ్,ఈఎస్ ఐ లాంటి సౌకార్యము కుడా కనీసం కల్పించడం లేదంటున్నారు.పైన తెలిపిన డిమాండ్లలన్నీ వెంటనే అమలు పరచకపోతె సమ్మె ఉదృతం అవుద్దని మంగళవారం భిక్షాటన కార్యక్రమంలో సిఐటియు పొద్దు బాలదేవ్, ఉమామహేశ్వరరావు ఆద్వర్యంలో కార్మికులు పీ.దెబో, బుచ్చన్న, సుందర్ రావు, జయరాం, లైకోణ్, చుచ్చయి, మచ్చేరాజు, సుమీత, బాబూరావు, పండు, సీమ, సుబ్బారావు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భవన కార్మికులకు అండగా జనసేన
### నియోజక వర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్



రావులపాలెం : రాష్ట్రంలో తీవ్ర ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని, కార్మికులకు అండగా నిలిచేందుకు నవంబరు 3న విశాఖపట్నంలో జరిగే జనసేన కవాతుకు కొత్తపేట జనసేన సైనికులు సిద్దంగా ఉన్నారని, కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని కొత్తపేట నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజక వర్గస్థాయి సమన్వయ సమావేశం బండారు శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సంద ర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక కొరత తీవ్రంగా ఉందని, భవనాలు నిర్మించడంలో సుమారు 40 రకాల భవన కార్మికులు పనిచేస్తూ జీవిస్తున్నారని, ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోయి ఉన్నారని, అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, రాష్ట్రంలో ఇసుక కొరత తీవ్రంగా ఉన్నా నియోజక వర్గ స్థాయిలో రాత్రి వేళల్లో మాఫియా కనుసన్నల్లో లారీల్లో ఇసుక తరలిపోతోందికాని సామాన్యునికి మాత్రం ఇసుక దొరకడంలేదని ఆరోపించారు. ప్రతి భవన నిర్మాణ కార్మికునికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని, నవంబరు 3న విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టిన జనసైనికుల కవాతుకు సైనికులు లక్షలాదిగా తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం చలో విశాఖపట్నం గోడ పత్రికను ఆవిష్క రించారు. పార్టీకోసం పనిచేస్తున్న ప్రతి జన సైనికునికి దన్యవాదాలు తెలియజేసారు. రాష్ట్రంలో కార్యకర్తలు, నాయకులు ఇతర పార్టీల వైపు చూస్తున్నారుకాని, జనసేన పార్టీ నుంచి మాత్రం ఒక్క వలస కూడా జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో పప్పుల బాబ్జి, సలాది సూర్యనారాయణ, జయ ప్రకాష్, ఓదూరి శ్రీను, కొత్తపల్లి శ్రీను వాసరావు, నరాల నారాయణ, బండారు స్వామిరావు, అంబటి కిషోర్, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, ఆశ్యా, జ్యోతి, కె. చంటి, ఆర్. శ్రీనివాసరావు, సోము పోతురాజు, కురప గిరిబాబు, బండారు బాబి, బండారు నవీన్, అంబటి కిషోర్, కురప వెంకన్న, సోము పోతురాజు, శింగిరెడ్డి ఏడుకొండలు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించండి

- ముఖ్యమంత్రి హామీని అమలు చేయాలని వినతి
- ఎంపి విజయసాయిరెడ్డితో వీజేఎఫ్ కార్యవర్గం బేటి



విశాఖపట్నం: జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి తక్షణమే ఇళ్ళ స్థలాలు కేటాయించాలని వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కోరింది. ఈ మేరకు పోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో కార్యవర్గసభ్యులు బుధవారం రాజ్యసభ సభ్యుడు ఢిల్లీలో ఎపి ప్రభుత్వం అదికార ప్రతినిధి వి విజయసాయిరెడ్డిని కలిసి జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై తెలిపయచేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉగాది నాటికి జర్నలిస్టులందరికి మూడు సెంట్ల చొప్పున స్థలాలు కేటాయించాలని వీరు కోరారు. ఇప్పటికే పలుమార్లు ధరఖాస్తులను జిల్లా పౌరసంబంధాల కార్యాలయంలో అందచేయడం జరిగిందని అయినప్పటికి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. విజేఎఫ్ వినతి పై విజయసాయిరెడ్డి సాను కూలంగా స్పందించారు. అక్రిడేషన్ జర్నలిస్టులందరికి స్థలాలు కేటాయించేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఇందుకు సంబంధించి మరో వినతిపత్రం, జాబితా వివరాలు అందచేయాలని ఆయన కార్యవర్గాన్ని కోరారు. ఉప సంపాద కులకు అదనంగా అక్రిడేషన్ మంజారు చేయాలని వీజేఎఫ్ కోరింది. విజేఎఫ్ వినోద వేదికకు లిఫ్ట్ కేటాయించేందుకు చర్యలు చేపడుతున్నట్టు విజయ్ సాయిరెడ్డి వివరిం చారు. ఈ సందర్భంగా విజెఎఫ్ కార్యవర్గం నాగరాజ్‌పట్నాయక్, దాడిరవికుమార్, కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరావు, దివాకర్, ఎమ్మెస్సార్ ప్రసాద్, వరలక్ష్మి తదితర్లు పాల్గొన్నారు.

## రైవాడ నీరు విడుదల

దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయం నుంచి బుధవారం రాత్రి 1000 క్యూసెక్కులు నీరు విడుదల చేసినట్లు జలాశయం అధికారులు తెలిపారు. బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి జలాశయం నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరింది. దీనితో శారదా నదిలోకి వేయి క్యూసెక్కుల నీటిని వదులుతున్నమని, దిగువనున్న లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని వారు కోరారు.

## బొడిగాపుట్‌లో చలిజ్వరాలు



అరకులోయః నియోజక వర్గం హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ బొడిగాపుట్ లో గిరిజనులు గతవారం రోజుల నుండి దగ్గు, జలుబు, చలి జ్వరంతో 20 మంది మంచం పట్టారని సిపిఎం రాష్ట్ర సభ్యుడు కిల్లో సురేంద్ర సందర్శించి పరామర్శించారు.

అలాగే వెంటనే వైద్య సేవాలు అందించాలని పాడేరు అడిషనల్ డిఎం అండ్ హెచ్‌వోకీ పిర్యాదు చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గిరిజన సంఘం నాయకులు ఎల్. ఈశ్వనాథము, కొర్రా దివాకర్ ఎల్. కేశవరావులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేదంపై గీతం నర్సింగ్ విద్యార్థినుల ర్యాలీ




సాగర్‌నగర్: మితిమీరిన ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే అనర్థాలను తెలియజెప్పడంతో పాటు రోజువారి అవసరాలకు ప్లాస్లిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని చాటిచెబుతూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఎండాడ, చిన రుషికొండతో పాటు గీతం ప్రాంగణంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనకలక్ష్మి మాట్లాడుతూ దేశంలో ఏటా 10లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు వెలువడుతున్నాయని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం 2022 నాటికి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని తీసుకున్న నిర్ణయానికి ప్రజల సహకారం అవసరమన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన జివితం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కృష్ణవైష్టవి వి.అనుష తదితరులు పాల్గొన్నారు.

## యాత కులం అభివృద్ధి కొరకు కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి

విశాఖపట్నంః ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో 10 లక్షల పైచిలుకు జనాభా కలిగిన యాత కులం అత్యంత అణగారిన వెనుకబడిన కులంగా ఉంది వారి అభివృద్ధి కొరకు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో యాత కార్పొరేషన్ ఏర్పాటు చేసి కుల అభివృద్ధికి సహాయం చేస్తానని తెలిపినారు కావున వెంటనే దానిని ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాము. బుధవారం జగదాంబ జంక్షన్‌లో గల కార్యా లయంలో జరిగిన యాత కులస్తుల సమావేశంలో సంఘ విద్యార్థి యువజన అధ్యక్షుడు రాజు గౌడ్ యాత మాట్లాడుతూ యాత కులం వారికి వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ జిల్లా యువజన కన్వీనర్ పోల వరపు శ్రీనివాసరావు . కార్యదర్శి కొలుసు లక్ష్మణ రావు, రాజు గౌడ్ యాత నాయకులు వడిసెల అప్పారావు, సూరిబాబు, రమేష్, పట్నాల రాజు, స్టూడెంట్ తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com







# మెడికల్ కాలేజీ ఏర్పాటుకు వైద్యాధికారులకు సీఎం ఆదేశాలు

తాడేపల్లి : పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివెందులలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే వేముల మండలం నల్లచెరువుపల్లిలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పులివెందుల నియోజకవర్గంలో 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పులివెందులు ఏరియా ఆస్పత్రి, వేంపల్లి సీహెచ్‌సీకి రూ. 30 కోట్లతో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్టీపీకి రూ. 50 కోట్లతో డీపీఆర్ సిద్ధం చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. పులివెందులలో కొత్త ఫైర్ స్టేషన్ బిల్డింగ్, వేంపల్లిలో కొత్త ఫైర్ స్టేషన్ మంజూరు చేశారు. పులివెందులలో రూ. 17.65 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నాడు-నేడు పథకం కింద పులివెందులలోని స్కూళ్ల అభివృద్ధి చేపట్టాలన్నారు.

వేంపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేశారు. జేఎన్‌టీయూ కొత్త లెక్చరర్ కాంప్లెక్స్, నైపుణ్యాభివృద్ధి కేంద్రానికి రూ. 10 కోట్ల నిధులు విడుదల చేశారు. సింహాద్రిపురం, వేంపల్లి పాలిటెక్నిక్ కాలేజ్‌లకు రూ. 15 కోట్లతో మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు. పులివెందుల నియోజకవర్గంలో కొత్తగా 7 గోడౌన్లు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలన్నారు. పులివెందుల శిల్పరామానికి అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్, గండి క్షేత్రం, గండికోట, ఒంటిమిట్ట, ఇతర పర్యాటక ప్రాంతాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటుకు ఆదేశాలు జారీచేశారు. వేంపల్లిలో బీసీ బాలురు, బాలికల వసతి గృహం, ఎస్సీ బాలిక వసతి గృహం ఏర్పాటుపై అనుమతులు ఇవ్వాలన్నారు. జాతీయస్థాయి ప్రమాణాలతో కూడిన విద్యాసంస్థను ఏర్పాటుకు ఆదేశించిన సీఎం వైఎస్ జగన్.. ఇందుకోసం ప్రముఖ విద్యా సంస్థలను సంప్రదించాలని సూచించారు. పులివెందుల పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మాల్ కమ్ మల్టీప్లెక్స్ ఏర్పాటుపై పరిశీలన చేయాలన్నారు.

# విద్య వ్యాపారం కోసం కాదు.. ఛారిటీలా నిర్వహించాలి

- ప్రమాణాలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు
- విద్యారంగ సంస్కరణలపై అధికారులకు సీఎం ఆదేశం
- సంస్కరణలపై సీఎంకు నివేదిక అందించిన నిపుణుల కమిటీ
- న్యాక్ తరహాలో రాష్ట్ర స్థాయిలో స్టేట్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ ఏర్పాటుకు నిర్ణయం

అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వ నిబంధనలను అనుసరించకుండా.. ప్రమాణాలు పాటించకుండా నడిచే ప్రైవేటు విద్యా సంస్థలపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఏ మేరకు నాణ్యతా ప్రమాణాలు ఉంటున్నాయో పరిశీలించి.. నిబంధనల ప్రకారం ప్రమాణాలు లేని వాటిని మూసివేయించాలన్నారు. విద్యా రంగంలో చేపట్టాల్సిన సంస్కరణలపై ఏర్పాటైన నిపుణుల కమిటీ సీఎం వైఎస్ జగన్‌తో మంగళవారం వెలగపూడిలోని సచివాలయంలో సమావేశమైంది. పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్, ఉన్నత విద్యలపై తమ సిఫార్సుల నివేదికను ప్రొఫెసర్ ఎన్.బాలక ృష్ణన్ ముఖ్యమంత్రికి సమర్పించారు. కమిటీ సిఫార్సులపై సీఎం వైఎస్ జగన్ సుదీర్ఘంగా చర్చించారు. సిఫార్సుల అమల్లోనూ కమిటీ భాగస్వామ్యం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా విద్యా రంగంలో చేపట్టాల్సిన పలు సంస్కరణలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో 1 నుంచి 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతి తరగతిలో సమగ్ర బోధనాభ్యసన ప్రక్రియలు కొనసాగాలని, ఇందుకోసం విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా టీచర్లు ఉండేలా చూడాలని సూచించారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నందున ఉపాధ్యాయులకు తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందన్నారు. కాగా, నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) తరహాలో స్టేట్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**ప్రైవేటు విద్యా సంస్థలపై నియంత్రణ**

ప్రైవేటు విద్యా సంస్థల్లో నిబంధనల అమలు, నాణ్యతా ప్రమాణాల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఇబ్బడిముబ్బడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని.. వీటిని నియంత్రించాలన్నారు. నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని తనిఖీలు చేపట్టాలని సూచించారు. సరైన సదుపాయాలు, ప్రమాణాలు పాటించని వాటిని మూసివేయాలని ఆదేశించారు. 100 ఎకరాలు ఉంటేనే వ్యవసాయ కళాశాలకు అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రైవేటు వ్యవసాయ కళాశాలల్లో ఈ మేరకు భూమి ఉండడం లేదని, విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కళాశాల విద్యలో ఏడాదిపాటు ఇంటర్న్‌షిప్ ఉండాలన్నారు. చదువు యువతకు ఉపాధి లేక ఉద్యోగం కల్పించాలని అభిప్రాయపడ్డారు. ప్రైవేటు యూనివర్సిటీల్లో నాణ్యతా ప్రమాణాలపై ప్రభుత్వానికి నియంత్రణ ఉండాలని, అలా లేనప్పుడు వాటిని ఎందుకు ప్రోత్సహించాలని ప్రశ్నించారు. నాణ్యతా ప్రమాణాలు లేనప్పుడు అవి ఇచ్చే సర్టిఫికెట్లకు ఏం విలువ ఉంటుందన్నారు. 'విద్య అనేది వ్యాపారం కోసమో, డబ్బు కోసమో కాదు. దీన్ని ఒక ఛారిటీలా నిర్వహించాలి.' అని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

**రూ.5 కోట్లతో టీచర్లకు శిక్షణ**
**సుధా నారాయణమూర్తి**

కమిటీ సభ్యురాలు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ సుధా నారాయణమూర్తి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ తరఫున రూ.5 కోట్లతో 1200 మంది టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఇంగ్లిష్ మాధ్యమం ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వ విద్యా రంగంలో మంచి మార్పులు వస్తాయన్నారు. సమావేశంలో విద్యా శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేశ్, ఉన్నత విద్యా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జేఎస్వీ ప్రసాద్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి, పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్, సాంకేతిక విద్య కమిషనర్ రమణ, నిపుణుల కమిటీ సభ్యులు సాంబశివారెడ్డి, రాజశేఖరరెడ్డి, జంధ్యాల తిలక్, ఈశ్వరయ్య, ప్రసాద్, ప్రొఫెసర్ దేశాయ్, నళినీ జునేజా, వెంకటరెడ్డి (ఎంవీ ఫౌండేషన్), తదితరులు పాల్గొన్నారు.



గాజువాక, దయాల్‌నగర్ గౌరీపరమేశ్వరుల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు

## కవి సమయం

### "అమ్మ"

అమ్మ - ఓలమ్మా!
అమ్మ - పుట్టిందమ్మా!
వొద్దు - వొద్దంటే;
రావద్దు - పుట్టొదంటే;
మళ్లీ పుట్టిందమ్మా!
ఆడబిడ్డల వల్ల ఎన్నో!
అగచాట్లు - అవమానాలు పడే అమ్మ
మగబిడ్డల వల్ల ఎంతో!
మానసిక క్షోభ పడే అమ్మ
భర్త వల్ల తాపులు - కిల్లలు పడే అమ్మ
మళ్లీ ఆ బాధలు అనుభవించరారాదని
మళ్లీ ఆడజన్మ ఎత్తి పుట్టోదన్నా!
ఐనా!... ...॥అమ్మ॥
ఆడబిడ్డ అనగానే చెత్త కుండీలకు
బలిఔతున్న అమ్మ
యవ్వనదశకి రాగానే ప్రేమ పేరిట
యాసిడ్ దాడులకు గురిఔతున్న అమ్మ.
పెళ్లైయాకా! వరకట్న హింసలకు
బగ్నమౌతున్న అమ్మ.
దన దాహపు కోరలకు, ఇతర దేశాలకు
అమ్ముడైపోతున్న అమ్మ
మళ్లీ ఆ బాధలు అనుభవించరారదని
మళ్లీ ఆడజన్మ ఎత్తిపుట్టోదన్నా!
ఐనా!... ...॥అమ్మ॥
బోసినవ్వు నవ్వుతూ;
సృష్టికి - సృజననునేనే
పురుషునికి - ప్రకృతినేనే
బాధలు భరించే - భూదేవిని నేనే
నీదనం కొండను - నేనే
నేనే పుట్టోదంటే ఎలా మరి అంది..
ఐనా!... ...॥అమ్మ॥

రచయిత
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం : కార్తీకం తిథి : శుద్ధ చవితి తె.4.13; జ్యేష్ఠ రా.1.24; ఉ.వ. 7.08 ల 8.44. వరకు — గురువారం 31-10-2019

**మేషం** : రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు సదవకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన వెంచర్ల పట్ల ఏకాగ్రత అవసరం. నిరుద్యోగులకు ఒక ప్రకటన కొత్త ఉత్సాహం కలిగిస్తుంది. స్త్రీలకు ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆర్థిక స్థితి మెరుగుపడటంతోపాటు రుణ విముక్తులు అవుతారు. వాదోపవాదాలకు దూరంగా ఉండటం మంచిది.

**వృషభం** : వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకం. స్త్రీలకు వస్త్రములు, అలంకరణలు, విలాస వస్తువుల పట్ల ఆకర్షణ పెరుగుతుంది. వాణిజ్య ఒప్పందాలు, స్థిరచరాస్తుల లావాదేవీల్లో ఏకాగ్రత వహించండి. వ్యాపారాబి, వృద్ధికి కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. గత కొంతకాలంగా మీరు అనుభవిస్తున్న ఒత్తిళ్లు, చికాకులు క్రమంగా తొలగిపోతాయి.

**మిథునం** : చేపట్టిన పనులలో ఓర్పు, పట్టుదల అవసరం. ఉద్యోగస్తుల సమర్థతకు మంచి గుర్తింపు లభిస్తుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థులకు ధ్యేయంపట్ల ఏకాగ్రత చాలా అవసరం.

**కర్కాటకం:** అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. లీజు, ఏజెన్సీ, స్థిరాస్తుల కొనుగోళ్ల విషయంలో తొందరపాటుతనం కూడదు. దంపతుల మధ్య కలహాలు తలెత్తే ఆస్కారం ఉంది. ఏజెంట్లు, మార్కెటింగ్ రంగాల వారి టార్గెట్లు పూర్తి కాగలవు. సేవ, సాంఘిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. దేవాలయాలను దర్శిస్తారు.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరి, ఆర్థిక పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు సంభవిస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో మార్పు వస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకరిస్తారు. తలపెట్టిన పనులు కొంత ఆలస్యంగానైనా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యే సూచనలున్నాయి.

**కన్య:** ఆస్తి వ్యవహారాల్లో ముఖ్యుల ప్రతిపాదనల్ని వ్యతిరేకిస్తారు. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు చేపడతారు. భాగస్వామిక చర్చల్లో కొత్త కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగస్తులకు తోటివారితో సమస్యలు తలెత్తుతాయి. నిరుద్యోగ యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ప్రైవేటు సంస్థలలోని వారికి నిరుత్సాహం కలిగిస్తుంది.

**తుల:** ఆర్థిక లావాదేవీలు, కీలకమైన వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్త్రీలకు చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. నిత్యావసర వస్తు వ్యాపారులకు, స్టాకిస్టులకు కలసిరాగలదు. ఆకస్మిక ఖర్చులు, తప్పనిసరి చెల్లింపులవల్ల ఒకింత ఒడిదుడుకులు తప్పవు. కుటుంబ సౌఖ్యం, ఆత్మీయులతో వినోదాలు వంటి శుభ పరిణామాలుంటాయి.

**వృశ్చికం:** స్త్రీల మాటకు వ్యతిరేకత ఎదురవుతుంది. విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనలకు గురవుతారు. ఉద్యోగయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. దూరపు బంధువుల నుంచి బహుమతులను అందుకుంటారు. చేతి వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం.

**ధనుస్సు:** ఉద్యోగస్తులకు అధికారులతో సమన్వయం లోపిస్తుంది. స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగుతాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది. స్థిరాస్తి క్రయ విక్రయాల్లో పునరాలోచన అవసరం. నూతన పెట్టుబడులు, టెండర్లు అనుకూలిస్తాయి.

**మకరం:** విద్యార్థులు నిరంతర కృషివల్ల అభివృద్ధి పొందుతారు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుంది. ఆస్తి వ్యవహారాలకు సంబంధించి సోదరులతో ఒక అవగాహనకు వస్తారు. వృత్తుల వారికి, ఏజెంట్లు, బ్రోకర్ల శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు అనుకూలిస్తాయి.

**కుంభం:** గృహంలో ఒక శుభకార్యానికి అనువైన వాతావరణం నెలకొంటుంది. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపులవల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. ప్రింటింగ్, బైండింగ్ పనివారలకు మందకొడిగా ఉంటుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలలో ఏకాగ్రత అవసరం. ఉద్యోగస్తుల కార్యదీక్ష, పట్టుదలకు అధికారుల నుంచి ప్రశంసలు లభిస్తాయి.

**మీనం:** దైవదీక్షలు, సామాజిక సేవలపట్ల ఆసక్తి పెరుగుతుంది. వృత్తుల వారికి అన్ని విధాలా కలసిరాగలదు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు ఆశాజనకం. బ్యాంకింగ్ వ్యవహారాల ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలు

# వేంకటేశ్వరుని సత్యలీలలు

నిత్యకల్యాణం.. పచ్చతోరణం అనే మాట వేంకటేశ్వరస్వామికి సంబంధించినదే. అసలే వైభవంతో వెలుగొందే స్వామి .. అలాంటి ఆయ న కల్యాణోత్సవం చూడటానికి రెండుకళ్ళూ చాలవు. స్వామి కల్యాణోత్సవాన్ని తిలకించడమే ఈ జన్మకి దక్కిన మొదటి అదృష్టమైతే, ఇక ఆ స్వామికి కల్యాణోత్సవాన్ని జరిపించడం వలన ఎంతటి పుణ్యఫలితాలు కలుగుతాయో అర్థం చేసుకోవచ్చు.అందుకే తిరుమలలో స్వామికి కల్యాణం జరిపించడానికి భక్తులు పోటీలు పడుతుంటారు. ఇక అంతవరకూ వెళ్లే అవకాశం లేని వాళ్లు తమకి దగ్గరలో గల వేంకటేశ్వరస్వా మికి కల్యాణం జరిపిస్తుంటారు. అవకాశాన్ని బట్టి కుటుంబసభ్యుల వరకూ .. బంధువులను పిలిచి ఈ వేడుకను జరుపుతుంటారు. మనసు లోని కోరికలు ఫలించడం కోసం .. ఫలించడం వలన ఈ వేడుకను జరిపిస్తుంటారు.ఇక ప్రతి ఏడాది ఈ వేడుకను జరిపించే భక్తుల సంఖ్య కూడా అధికంగానే వుంటుంది. వేంకటేశ్వర స్వామికి .. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఇలా కల్యాణాన్ని జరిపించడం వలన, సమస్త కష్టనష్టాలు తొలగిపోతాయి. దోషాలు .. పాపాలు .. నశించిపోతాయి. దారిద్ర్యము .. దుఃఖము దూరమై ఆయురారోగ్యాలు కలుగుతాయి. స్వామివారి కల్యాణాన్ని చేయించినవారికి ఎంతటి పుణ్యఫలం లభిస్తుందో, చూసినవారికి సైతం అంతటి పుణ్యఫలం లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది. లోకకళ్యాణం కొరకై యజ్ఞం తలపెట్టిన మహర్షులు త్రిమూర్తులలో గొప్పవారెవరో నిర్ణ యించమని భృగుమహర్షిని పంపుతారు. అరి కాలిలో నేత్రం కారణంగా తనకి గల శక్తిపట్ల గర్వితుడై ఉన్న భృగు మహర్షి, తొలుత సత్య లోకాన్ని చేరాడు. వేదగానం చేస్తూ బ్రహ్మ దేవుడు, ఆయన గాత్రానికి వీణానాదాన్ని అంది స్తూ సరస్వతీ దేవి సంగీతంలో సంలీనులై ఉన్నా రు.



నాగుల చవితి సందర్భంగా 39వ వార్డ పరిదిలో గల తెన్నేటి విశ్వనాథ సంక్షేమ సేవా సంఘం వారి ఆద్వర్యంలో నాగుల గావంచలు సుమారు 500 గావంచ లు భక్తులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘ చైర్మన్ సనపల బంగారు రాజు, మురళి నగర్ రెసిడెన్షియల్ వైస్ ప్రెసిడెంట్ సనపల వరప్రసాద్,తెన్నేటి విశ్వనాథ సంక్షేమ సేవా సంఘ ప్రెసిడెంట్ నంబాళ్ళ ఈశ్వర రావు,సనపల ఉమాపతి , మెట్టాగంగాధర్ ,కనమటి రఘు,రాజేష్ బాబు, కమిటీ సభ్యులు రాము,మణిదీప్, కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ అనుకరణ

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీని అనుకరించారట (ఇమిటేట్). ఆఫ్గాన్‌లోని అమెరికా విధానాల గురించి చర్చించే సమయంలో ట్రంప్.. ప్రధాని మోదీ ఈ విషయమై ఒకప్పుడు తనతో చెప్పిన వ్యాఖ్యలను చెబుతూ భారత యాసలో మాట్లాడారట. ఈ మేరకు అమెరికాలోని ప్రముఖ డెయిలీ వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. అసలేం జరిగిందంటే..

భారత ప్రధాని మోదీ గతేడాది జూన్‌లో అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ సందర్భంలో మోదీ, ట్రంప్ ఓవల్ ఆఫీస్‌లో సమావేశమై ఆఫ్గాన్ అంశంపై చర్చించారు. ఆ సమయంలో ప్రధాని మోదీ.. ట్రంప్‌తో ఏ దేశమూ ఇతర దేశం నుంచి చాలా తక్కువ ఆశించి.. చాలా ఎక్కువ ఇవ్వదు అని అన్నారని విశ్వసనీయ వర్గాలు చెప్పినట్లు వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. అయితే మోదీ వ్యాఖ్యలు అమెరికాపై ప్రపంచ దేశాల దృక్పథం ఎలా ఉందో తెలియజేస్తున్నాయని ట్రంప్ భావిస్తున్నట్లు వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది.

ఇటీవలే ఇదే విషయాన్ని ట్రంప్ ప్రస్తావిస్తూ.. మోదీ చెప్పిన ఆ వ్యాఖ్యలను భారత యాసలో చెప్పినట్లు కథనంలో వెల్లడించింది. ట్రంప్.. మోదీని అనుకరించి భారత యాసలో మాట్లాడారు అని సీనియర్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు చెప్పారు



విశాఖ పశ్చిమ నియోజకవర్గం 43వ వార్డు గవర కంచరపాలెంకు చెందిన వై.నారాయణరావు క్యాన్సర్ వ్యాధికి గురికావడంతో వైద్య ఖర్చుల కోసం వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 260000/- రూపాయల ఎల్‌ఓసి పత్రాన్ని అందజేసిన మీ మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డా.విజయ ప్రసాద్ మళ్ళ.

# కుళ్లిపోయిన కోడి గుడ్లు పెట్టిన పాఠశాల సిబ్బందికి చార్జి మెమోలు

**అక్షరాలు నేర్పండి.. పదాలుపలికించండి.. లేదంటే చర్యలు తప్పవన్న జిల్లా విద్యాశాఖ అధికారి**
**2020 ఫిబ్రవరి 28 నాటికి పరిస్థితులు మారకపోతే**
**చర్యలు తప్పవని హెచ్చరించిన డీఈఓ లింగేశ్వర రెడ్డి**


నర్సీపట్నం: జిల్లా పరిషత్ బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో కుళ్లిపోయిన కోడి గుడ్లు పెట్టిన విషయంపై డిఇఓ లింగేశ్వర రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన తనిఖీ సమయంలో కూడా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు అంతా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై ఆయన మండిపడ్డారు. వారందరికీ చార్జి మెమోలు ఇస్తున్నట్లు ఆయన బహిరంగంగా తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశంలో పలు హెచ్చరికలు చేశారు. పిల్లలకు అక్షరాలు రాకపోవడం, పదాలు పలకడం రాకపోవడం చాలా దారుణమైన విషయం గా పరిగణిస్తున్నామన్నారు. చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. మేము చాలా ఖచ్చితంగా ఉద్యోగం చేస్తున్నాం అని చెప్పగలిగిన ఉపాధ్యాయులు ఎవరైనా ఉన్నారా అని డిఇఓ అడిగిన ప్రశ్నకు ఒక ఉపాధ్యాయుడు కూడా చేయి ఎత్తకపోవడం విస్మయానికి గురి చేసింది. అనంతరం ఆయన మాట్లాడుతూ 2020 ఫిబ్రవరి 28వ తేదీ కల్లా పరిస్థితులు మారకపోతే నేరుగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ విషయంలో విద్యార్థుల నైపుణ్యం విషయంలోనూ స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రధాన బాధ్యత వహించాలని సూచించారు. అవినీతి అంతం విద్యాశాఖ పంతం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని ఆయన విలేకరులకు తెలిపారు. ఉపాధ్యాయ వ ృత్తికి కొంత సేవాద ృక్పథం ఖచ్చితత్వం ఉండాలని సూచించారు. తాను సూచించిన మార్పులు పాఠశాలలో రాకపోతే కచ్చితంగా చర్యలు చేపడతానని ఆయన బహిరంగంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం హిందీ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# 2వేలకు మించి విరాళం ఇవ్వొద్దు

దిల్లీ: రాజకీయ పార్టీలకు నగదు రూపంలో రెండు వేల రూపాయలకు మించి విరాళం ఇవ్వొద్దని ఆదాయపు పన్ను శాఖ ప్రజలను హెచ్చరించింది. అలా కాదని అధిక మొత్తంలో నగదు రూపంలో విరాళాలను అందజేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఐటీ అధికారులు ప్రకటనను విడుదల చేశారు. ఈ మేరకు అన్ని జాతీయ దినపత్రికల్లో ఐటీ శాఖ ఓ ప్రకటనను ఇచ్చింది.

# ధర్మ పోరాటాలకు పుట్టినిల్లు విశాఖ శారదా పీఠం

## నాగుల చవితి శుభదినాన శ్రీచరణుల జన్మదినం సందర్భంగా ప్రత్యేక వ్యాసం



సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో విశాఖ శారదా పీఠం ఎప్పుడూ ముందుంటుందని, ధర్మ పోరాటాలకు పుట్టినిల్లుగా విశాఖ శ్రీ శారదాపీఠం అవతరించిందని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు పేర్కొన్నారు. విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు మరియు ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారి ఆశీస్సులతో విశాఖ శ్రీ శారదాపీఠ ప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి పూజలు మహా వైభవంగా జరుగుతున్నాయి. ఉత్తర పీఠాధిపతిగా శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి మహా స్వామిని నియమించిన విషయం విదితమే. శ్రీచరణుల వద్ద అపూర్వ శిష్యరికం చేసి సమస్త వేద సారాలను, పురాణ, ఇతిహాసాలను ఔపాసన పట్టి ఉత్తర పీఠాధికారిగా మహాస్వామి దివ్య ఆశీస్సులతో నియమింపబడడం విశేషం. ప్రతిరోజు పీఠంలో ఆధ్యాత్మిక, దైవిక కార్యక్రమాలు విశేషంగా జరుగుతుంటాయి. తొలుతగా గురువందనంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమై గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచన, మండపారాధన, చండీహూమం, శ్రీచక్రార్చనాది కార్యక్రమాలు శాస్రోక్తంగా వేద పండితులు నిర్వహిస్తుంటారు. అనంతరం శ్రీ స్వామివారు శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి విశేషాభిషేకం నిర్వహించి మంత్రిపుష్ప నీరాజనాదులు సమర్పిస్తుంటారు. పీఠంలో పండగలలో విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో పాటు అనేక ధార్మిక ఉపన్యాసాది ప్రవచనాలు, అనేకసార్లు అన్నదాన, వస్త్రదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహిస్తుంటారు. పీఠంలో ఎంతో మంది వేద విద్యార్థులు తమ విద్యనభ్యసిస్తూ ధార్మిక ప్రవృత్తిని కలిగి ఉంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలూ చేస్తుంటారు. అందులో భాగంగా ఎన్నో సార్లు ఉచిత వైద్య శిబిరాలు, పాఠశాల విద్యార్థులకు పుస్తక వితరణ తదితర సేవా కార్యక్రమాలు చేపట్టారు. భక్త జనులకు వేద ఆశీర్వచములే కాకుండా ప్రజాశ్రేయస్సు దృష్ట్యా అనేక ధర్మ ప్రచారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా దేశంలో చాలా పుణ్యక్షేత్రాలలో పీఠానికి అనుబంధ సంస్థలను స్థాపించి ధర్మప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పీఠాలకు విశేష ఆదరణ లభించడం ముదావహం. ప్రతీ సంవత్సరం చాతుర్మాస్య దీక్షకై రుషీకేష్‌కు వెళ్లి అక్కడ గల పీఠ కార్యాలయంలో దీక్ష వహిస్తూ ధర్మ ప్రచారాన్ని గావించేవారు. సాధుసంతులకు విశేష అన్న. వస్త్ర దానాలు నిర్వహిస్తూ అక్కడ గల గిరిజనులకు శీతాకాలంలో దుప్పట్లు పంపిణీ చేసేవారు. పవిత్ర హిమాలయాలను దర్శించుకుని పావన గంగా నదీ తీరంలో ఆశ్రమంలో ఉంటూ ఉపనిషత్తులపై ప్రవచనాలు చేస్తుంటారు. భారతదేశం పుణ్య క్షేత్రాలకు ప్రసిద్ధి అని చెపుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వర స్వామి, ఫళని సుబ్రహ్మణ్యం స్వామి, శబరిమలై అయప్ప స్వామి దేవస్థానాలు దక్షిణ భారతదేశంలో మహిమ గల పుణ్యక్షేత్రాలని అన్నారు.

### ధర్మ ప్రచార యాత్రలో భాగంగా..

తెలంగాణలో ధర్మ ప్రచార యాత్రలో భాగంగా విశాఖ శ్రీ శారదాపీఠ ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి గత కొద్ది రోజుల నుండి రాష్ట్రంలోని నలుమూలలా పర్యటించి హిందూ ధర్మ ప్రచారాన్ని గావించారు. ఇందులో భాగంగా ఈ ధర్మ ప్రచార యాత్రకు సంఘీభావం తెలుపుతూ ఈ యాత్రలో మహాస్వామి వారు పలు వైదిక కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు ఆశీర్వాదం చేశారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన సహస్ర చండీయాగానికి మహాస్వామి వారు విచ్చేయడంతో వారికి వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణ కుంభంతో వేదపండితులు స్వాగతం పలికారు. అనంతరం మహా స్వామి వారు అభిభాషిస్తూ తెలంగాణ రాష్ట్రంతో విశాఖ శ్రీ శారదా పీఠానికి ప్రత్యేక అనుబంధముందని, ఇక్కడి ప్రజలు భక్తిభావ ప్రపత్తులతో అమ్మను దర్శించుకోవడం ఎంతైనా ముదావహమని అన్నారు. 10 ఉమ్మడి జిల్లాల్లో స్వాత్మానంద ధర్మ ప్రచార యాత్రను ప్రజలు అపూర్వంగా ఆదరిస్తున్నారని మహాస్వామి వారు తెలియజేశారు. ప్రధానంగా తెలంగాణ సీఎం కేసీఆర్‌కు మాపై గురుభావన కలిగి ఉన్నారని, కేసీఆర్ కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రంలో స్వాత్మానంద ధర్మప్రచార యాత్ర మొదలు పెట్టారని మహాస్వామి వారు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న మహాస్వామి వారికి, స్మాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సీతారామ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల అనంతరం స్వాములిరువురకు సీతారాముల చిత్రపటాన్ని, ప్రసాదాలను ఆలయ ఇఓ డి. సురేష్ బాబు అందించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార యాత్ర, తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త దరువు యండీ సిహెచ్ కరణ్ రెడ్డి, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### శారదా పీఠంలో గణపతి, శారదా దేవి మహోత్సవాలు

విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు మరియు ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారి ఆశీస్సులతో విశాఖ శ్రీ శారదాపీఠ ప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా శరన్నవరాత్రి మహూత్సవాలు ఘనంగా జరిపారు. అమ్మవారికి జరిగే పూజా కార్యక్రమాలలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. సాయంత్రం వందలాది మంది మహిళలు కుంకుమ పూజలలో పాల్గొన్నారు. అనంతరం పూజ్యస్వామివారు అమ్మవారికి ఏకదశహారతులు ఇచ్చారు. అలాగే అశేషంగా తరలి వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మూల నక్షత్రం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసములు మరియు విద్యార్థిని విద్యార్థులచే సరస్వతీ రాజశ్యామలా అమ్మవారికి విశేష పూజ నిర్వహించారు








## జేడీయూ అధ్యక్షుడిగా నితీష్ తిరిగి ఎన్నిక



న్యూఢిల్లీ: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జనతా దళ్ యునైటెడ్ (జేడీయూ) అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికయ్యారు. మూడేళ్ల పాటు ఆయన ఈ హోదాలో కొనసాగుతారు. బుధవారంనాడు జరిగిన పార్టీ నేషనల్ కౌన్సిల్ సమావేశంలో నితీష్ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నితీష్ మాట్లాడుతూ, జేడీయూకు జాతీయ పార్టీ గుర్తింపు తెచ్చేందుకు ఇతర రాష్ట్రాల్లోనూ పార్టీని విస్తరిస్తామని చెప్పారు.

'పార్టీకి జాతీయ హోదా తీసుకువచ్చే దిశగా బీహార్ వెలుపల కూడా జేడీయూను విస్తరించేందుకు తొలి ప్రాధాన్యం ఇస్తాను. జార్ఖండ్, ఢిల్లీ, ఈశాన్య రాష్ట్రాలు సహా ఇతర రాష్ట్రాల్లో పార్టీని విస్తరించదలిచాం' అని నీతీష్ తెలిపారు. పార్టీ నేషనల్ కౌన్సిల్ సమావేశానంతరం జేడీయూ ప్రధాన కార్యదర్శి త్యాగి మాట్లాడుతూ, త్వరలో జరుగనున్న ఢిల్లీ, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ జేడీయూ పోటీ చేస్తుందని చెప్పారు. బీహార్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, రామ్ విలాస్ పాశ్వాన్ సారథ్యంలోని లోక్ జన్‌శక్తి పార్టీ (ఎల్‌జేపీ)తో కలిసి పనిచేస్తామన్నారు. 2010 ఎన్నికల్లో సాధించిన సీట్లు కంటే ఎక్కువ సీట్లే సాధిస్తామనే ధీమాను త్యాగి వ్యక్తం చేశారు.

## బంగ్లాదేశ్‌లో చిచ్చు రేపిన షకీబ్ నిషేధం.. వందలాదిగా నిరసన

ఢాకా: అవినీతి కేసులో బంగ్లాదేశ్ మాజీ టెస్ట్, టీ-20 కెప్టెన్ షకీబ్ అల్ హసన్‌పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) రెండేళ్ల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. గత ఏడాది మ్యాచ్ ఫిక్సింగ్ కోసం అగర్వాల్ అనే బుకీ షకీబ్‌తో చర్చలు జరిపాడు. అయితే ఈ విషయాన్ని షకీబ్ వెంటనే ఐసీసీ అవినీతి నిరోధక విభాగంకు ఫిర్యాదు చేయలేదు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఐసీసీ.. అతనిపై విచారణకు ఆదేశించింది. విచారణలో షకీబ్ తప్పు చేసినట్లు అంగీకరించడంతో.. అతనిపై నిషేధం పడింది. అయితే షకీబ్‌పై నిషేధం బంగ్లాదేశ్‌లో చిచ్చు రేపింది. అతనిపై విధించిన నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలంటూ.. వందలాదిగా అభిమానులు నిరసనకు దిగారు. షకీబ్ సొంత గ్రామం మగురాలో దాదాపు 700 మంది అభిమానులు రాస్తారోకో చేపట్టారు. నిరసనకారులు హైవేపై ర్యాలీ నిర్వహించారు. అంతేకాక.. ఐసీసీకి వ్యతిరేకంగా వాళ్లు మానవహారంగా ఏర్పడ్డారు అని పశ్చిమనగర పోలీస్ ఛీఫ్ సైపుల్ ఇస్లామ్ తెలిపారు.షకీబ్‌పై కుట్ర చేసి నిషేధం విధించారని నిరసనకారులు ప్లకార్డులు ప్రదర్శించారు. దేశ రాజధాని ఢాకాలోనూ చిన్న ఎత్తున నిరసనలు జరిగాయి.

## అయోధ్య తీర్పు నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఎస్ కీలక నిర్ణయం

లక్నో: అయోధ్య తీర్పు ఎలా ఉన్నా దానిని ఆమోదించాల్సిందేనని, సుప్రీం తీర్పుకు కట్టుబడి వ్యవహరించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ నిశ్చితాభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది. దశాబ్దాలుగా నలుగుతున్న అయోధ్య వివాదంపై నవంబర్ 17వ తేదీ లోపు సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పును వెలువరించనుంది. తీర్పు నేపథ్యంలో నవంబర్‌లో జరుగాల్సిన సంఘ్ కార్యక్రమాలన్నీ రద్దు చేస్తూ ఆర్‌ఎస్‌ఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. స్వయం సేవకులంతా తమ పర్యటనలను రద్దు చేసుకోవాలని కూడా కోరింది. అయోధ్య కేసు వ్యవహారంలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని సంస్థ భావిస్తున్నట్టు ఆర్‌ఎస్‌ఎస్ వర్గాలు తెలిపాయి. తీర్పు తర్వాత, ఏదైనా జరిగితే, ఆ అపవాదు తమపై పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆర్‌ఎస్‌ఎస్ భావిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకుని అక్టోబర్ 31 నుంచి నవంబర్ 4 వరకూ హరిద్వార్‌లో జరగాల్సిన కీలక సమావేశాన్ని ఆర్‌ఎస్‌ఎస్ వాయిదా వేసింది. ఐదేళ్లకు ఒకసారి జరిగే కీలకమైన సమావేశం ఇది. షెడ్యూల్ ప్రకారం ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సురేష్ భయ్యాజీ, దత్తాత్రేయ హోసబలె, తదితర ముఖ్య నాయకులు హాజరు కావాల్సి ఉంది. పలువురు బీజేపీకి చెందిన నేతలు సైతం హాజరువుతారనే ప్రచారం జరిగింది. ఈ సమావేశంలో రామాలయ నిర్మాణానికి సంబంధించిన వ్యూహాలు లేదా నిర్మాణ తేదీల ప్రకటనపై చర్చించే అవకాశం ఉందనే ఊహాగానాలు కూడా వెలువడ్డాయి.

కాగా, నవంబర్ 4న అయోధ్యలో జరగాల్సిన దుర్గా వాహిని క్యాంప్, 17న లక్నోలో జరగాల్సిన 'ఏకల్ కుంభ్'ను కూడా ఆర్‌ఎస్‌ఎస్ రద్దు చేసింది. అలాగే, ప్రచారక్‌లు తదుపరి ఆదేశాలిచ్చేంత వరకూ తమకు నిర్దేశించిన సెంటర్లకే పరిమితం కావాలని కూడా సంస్థ ఆదేశాలిచ్చినట్టు ఆర్‌ఎస్‌ఎస్ వర్గాలు తెలిపాయి. అయితే సంస్థ అగ్రనేతలకు మాత్రం ఇది వర్తించదని చెప్పారు.

## 'టిప్పు' పేరు పాఠ్యాంశాల నుంచి తీసేసే యోచన



బెంగళూరు: టిప్పు సుల్తాన్ పేరును పాఠ్యాంశాల్లోంచి తీసేయాలన్న ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని కర్ణాటక ముఖ్యమంత్రి యడియూరప్ప తెలిపారు. బుధవారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా టిప్పు జయంతి జరపమని, అలాగే ఆయనకు సంబంధించిన అంశాలను పాఠ్యపుస్తకాల నుంచి తొలిగించే ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. టిప్పు సుల్తాన్ స్వాతంత్ర్య సమరయోధుడంటూ కొందరు చేస్తున్న వాదనతో తాను ఏకీభవించనని కూడా ఆయన స్పష్టం చేశారు. చరిత్ర పాఠ్యాంశాల నుంచి టిప్పు ప్రస్తావనను తొలగించాలంటూ బీజేపీ ఎమ్మెల్యే అప్పాచు రంజన్ చేసిన ప్రతిపాదనకు సంబంధించి కర్ణాటక టెక్స్ట్‌బుక్ సొసైటీ డెరెక్టర్‌కు ఈనెల 28 రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సురేష్ కుమార్ లేఖ రాశారు. మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని కూడా మంత్రి ఆదేశించారు. చరిత్రకు అవాస్తవాలు జోడించరాదని, పాఠ్యాంశాల్లో టిప్పును స్వాతంత్ర్య సమరయోధుడుగా చిత్రీకరించారని రంజన్ ఇంతకుముందు మంత్రి సురేష్‌కు కూడా ఒక లేఖ రాశారు. 'టిప్పు తమ సామ్రాజ్య విస్తరణ కోసం కొడగు, మంగళూరు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు వచ్చాడు. ప్రజలను మతం మార్చి, తన సామ్రాజ్యాన్ని మరింత విస్తరించుకోవాలనుకున్నారు' అని ఆ లేఖలో రంజన్ తెలిపారు. టిప్పుది పర్షియన్ భాష అని, కన్నడం పట్ల ఆయనకు ఏమాత్రం గౌరవం లేదని కూడా ఆయన వివరించారు.

మడకేరి ప్రాంతాన్ని జఫరాబాద్‌గా, మంగళూరును జలాలాబాద్‌గా మార్చారని, అనేక ఆలయాలు, చర్చిలను లూటీ చేశారని, కొడగులో 30,000 కొడవాస్‌లను మతం మార్చారని అన్నారు. కాగా, టిప్పు సంతతికి చెందిన మహ్మద్ షహీద్ అలం ఈ వాదనను తోసిపుచ్చారు. మాజీ పాలకులను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకోవాలని చూడటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

















# పి.ఎస్.ఎస్. సర్వే త్వరితగతిన చేయాలి .. సాంకేతిక సమస్యలుంటే తెలియజేయాలి

## ఆర్డిఓలు, తహసిల్దార్లు, ఎ.ఓ.లతో వై.యస్.ఆర్. రైతు భరోసాపై వీడియో కాన్ఫరెన్సులో వెల్లడించిన జాయింట్ కలెక్టర్ శివ శంకర్



విశాఖపట్నం : ప్రజా సాధికారిక సర్వేను త్వరితగతిన చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్.శివ శంకర్ తహసిల్దార్లు, వ్యవసాయాధికారులను ఆదేశించారు. వై.యస్.ఆర్. రైతు భరోసా పై ఆర్డిఓలు, తహసిల్దార్లు, వ్యవసాయాధికారులతో ఆయన బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఖాతాలకు జమ కాని వాటిపై దృష్టి సారించాలన్నారు.

ప్రస్తుతం జిల్లా మొత్తంలో పి.ఎస్.ఎస్. సర్వే, తప్పుడు ఆధార్ సీడింగ్, తదితరమైనవి 9 వేల 900 కేసులు ఉన్నాయని, ప్రజా సాధికారిక సర్వే చేయని కేసులను త్వరితగతిన చేయాలని ఆదేశించారు. తప్పుడు ఆధార్ సీడింగ్ లను వాటిని సరిచేయాలని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వీఆర్ఓలు, ఎంపిఇఓలతో త్వరితగతిన చేయించాలన్నారు. రిజెక్ట్ అయిన ఖాతాలు 2వ తేదీ (శనివారం) నాటికి పూర్తి చేయాలని చెప్పారు. ప్రజా సాధికారిక సర్వే పూర్తి అయినా పేమెంట్లు జరగని కేసులు ఉన్నాయని, వాటిని కూడా శనివారం నాటికి పేమెంట్లు పూర్తి చేయాలని తెలియజేశారు. డెత్ కేసులు, మైగ్రేషన్ కేసులు ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెందుర్తి, భీమిలి, పద్మనాభం, తదితర మండలాల్లో ఎక్కువగా ఉన్న పి.ఎస్.ఎస్. సర్వే, తప్పుడు ఆధార్ సీడింగ్ ఎక్కువగా ఉన్నాయని, వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. పి.ఎస్.ఎస్. సర్వే, తప్పుడు ఆధార్ సీడింగ్, డెత్ కేసులు, మైగ్రేషన్ కేసులు తదితర వాటిపై మండలాల వారీగ ఆయన సమీక్షించారు. సాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సాంకేతిక సమస్యలపై ఆర్.టి.జి.ఎస్. వారితో మాట్లాడి సరిచేయనున్నట్లు ఆయన చెప్పారు. విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో శిక్షణ కలెక్టర్ ప్రతిష్ట, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు మల్లిఖార్జునరావు, ఆయా మండలాల నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాడేరు నుండి సబ్ కలెక్టర్ వెంకటేష్, ఆర్డిఓలు, తహసిల్దార్లు, వ్యవసాయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరంలో గవర్నర్ పర్యటన

విజయవాడ: గురువారం విజయనగరం జిల్లాలో గవర్నర్ బిశ్వభూషణ్ పర్యటించనున్నారు. సాలూరు, పాచిపెంట మండలాల్లో ఆయన పర్యటిస్తారు. సాలూరులోని గిరిశిఖర హాస్టల్‌ని సందర్శించనున్నారు. పాచిపెంట మండలం అమ్మవలసలో గిరిజనులతో గవర్నర్ ముఖాముఖి నిర్వహిస్తారు.

అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్ గిరిజన విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేయనున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# భవానీ దీక్ష గోడపత్రికలు, కరత్రాల ఆవిష్కరణ

విజయవాడ: ఈ రోజు అనగా ది.30-10-2019 న సాయంత్రము 05.00 గం.లకు బ్రాహ్మనవీది, జమ్మిదొడ్డి లోని దేవస్థానము యొక్క పరిపాలనా కార్యాలయము నందలి మీటింగ్ హాలు నందు జరిగిన సమావేశము నందు భవానీ దీక్ష మహోత్సవముల గోడపత్రికలు మరియు కరపత్రములును రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస రావు చేతుల మీదుగా ఆవిష్కరించడము జరిగినది. ఈ కార్యక్రమము నందు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.వి. సురేష్ బాబు , ఆలయ కార్యనిర్వాహక ఇంజినీరు డి.వి.భాస్కర్, ఆలయ సహాయ కార్యనిర్వహనాధికారులు, పర్యవేక్షకులు, పౌరసంబందాల అధికారి మరియు ఇతర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

అనంతరము దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ అన్నిశాఖల అధికారుల సమన్వయముతో దసరా మహోత్సవములు ఘనముగా నిర్వహించామని, అదే విధముగా రానున్న అమ్మవారి భవానీ దీక్షలులో కూడా భక్తులకు అమ్మవారి దర్శనము, ఇరుముడి, హోమగుండం, ప్రసాదాల నిర్వహణ తదితర కార్యక్రమములు అన్నియూ అన్ని శాఖల అధికారుల సమన్వయముతో భక్తులకు ఎటువంటి అసౌకర్యము, ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలతో భవానీ దీక్ష మహోత్సవములు నిర్వహించనున్నట్లు తెలిపి, ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

అనంతరము కార్యనిర్వహణాధికారి ఎం.వి.సురేష్ బాబు భవానీ దీక్షా మహోత్సవముల సమయములను తెలిపారు.

మండల దీక్షాదారణ ప్రారంభము : ది.08-11-2019 నుండి ది.12-11-2019 వరకు
(కార్తీక శుద్ధ ఏకాదశి నుండి కార్తీక శుద్ధ పౌర్ణమి వరకు)
అర్ధ మండల దీక్షాదారణ ప్రారంభము : ది.28-11-2019 నుండి ది.01-12-2019 వరకు
కలశ జ్యోతి ఉత్సవము : ది.11-12-2019 పూర్ణిమ (రాత్రి)
భవానీ దీక్షా విరమణలు ప్రారంభము: ది.18-12-2019 నుండి ది.22-12-2019 వరకు

ది. 11-12-2019 పూర్ణిమ రోజు సాయంత్రం నుండి జరుగు కలశజ్యోతి కార్యక్రమము సత్యనారాయణపురం లోని రామకోటి శివరామ క్షేత్రం నుండి సాయంత్రం 06 గం.లకు



ప్రారంభమగునని, వివిధ ప్రాంతములనుండి జ్యోతులు తెచ్చు భక్తులు రాత్రి 11 గం.ల లోపు జ్యోతులు సమర్పించవలెనని కోరారు. భవాని దీక్ష విరమణల సందర్భముగా దుర్గా ఘాట్, పద్మావతి ఘాట్, సీతమ్మవారి పాదాలు నందు భక్తులకు స్నానాలు చేయుటకు ఏర్పాట్లు చేసామని, గత సంవత్సరము వాలే %ఎవీజ% నకు ఎదురుగా కేశఖండన శాల ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. భక్తుల కోరిక మేరకు భవానీ దీక్షల %ౖశీఎజూశ్రీవ్ం% మరియు పోస్టర్స్ తయారు చేశామని, ఆసక్తి గల గురుభవానీ లు సంప్రదించిన యెడల వారికి అందజేయుదమని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా అన్ని శాఖల సమన్వయముతో ఏర్పాట్లు చేస్తున్నామని, భవానీదారులకు అరిటాకు నందు భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

అనంతరము విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయముతో దసరా మహోత్సవములు ఘనముగా నిర్వహించామని, అదే విధముగా రానున్న అమ్మవారి భవానీ దీక్షలులో కూడా భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయముతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసి భవానీ దీక్ష మహోత్సవములు నిర్వహించనున్నట్లు తెలిపారు.

CHANGE OF NAME
I, SARAMALLA NAGAYYA
( Old Name )
S/O SARAMALLA PAPA RAO
Residing at
PALLAPU CHAMAVARAM
ROWTHULAPUDI MANDAL
EAST GODAVARI DIST. AP.
Do hereby declared that
Changed my old name
SARAMALLA NAGAYYA
to New name
SARAMALLA NAGU
I request all to consider
my name
SARAMALLA NAGU
S/O SARAMALLA PAPA RAO

## ఎపిఎక్స్‌ప్రెస్‌కు స్లీపర్ కోచ్‌లు ఏర్పాటు చేయాలి

### సీపీయం కార్యదర్శి లోకనాథం

విశాఖపట్నం : విశాఖ - న్యూఢిల్లీ మధ్య నడుస్తున్న ఎపి ఎక్స్‌ప్రెస్‌కు 7 స్లీపర్ కోచ్‌లను ఇస్తామని ప్రకటించారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలపట్ల, ముఖ్యంగా ఉత్త రాంధ్రవాసుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.

## రీజన్సీ ఘటనకి సంబంధించి పోలీస్‌స్టేషన్ పై దాడి కేసులో 49మందికి జైలుశిక్ష

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో జనవరి 27 2012 సంవత్సరంలో రీజెన్సీ పరిశ్రమ లో జరిగి విధ్వంసకర సంఘటన లో భాగంగా యానాం పోలీస్ స్టేషన్ పై దాడి చెసిన కేసుకు సంబంధించి పుదుచ్చేరి సి.బి.ఐ కోర్టు 49 మంది కి ఒక్కోకరికి రెండు సంస్సరాలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది ఎడూన్నర సంస్సరాలు విచారణ అనంతరం పుదుచ్చేరి కోర్టులో ఇప్పటి వరకు జరిగిన వాదప్రతివాదనల నేప థ్యంలో ఎట్టకేలకు బుధవారం పుదుచ్చేరి కోర్టు తీర్పు నిచ్చింది. 84 మంది దోషులుగా నమోదైన ఈ కేసులో 49 మందికి ఒక్కొక్కరికి రెండు సంవత్సరాల చొప్పున జైలుశిక్ష, మిగిలిన 35మందిని నిరపరాధులుగా తీర్పు నిచ్చింది. ఈ తీర్పుపై కార్మి కులు పై కోర్టులో పిటీషన్ దాఖలు చేయనున్నారు.

## నీతి నియమాలే ఉద్యోగులకు రక్ష

### ఏ సి బి అదనపు ఎస్పి షకీలా భాను




విశాఖపట్నం: ఉద్యోగులు నిజాయితీతో, నిబద్ధతతో విధులు నిర్వహించి నట్లయితే గౌరవం, కుటుంబానికి రక్షణ ఉంటుందని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అదనపు ఎస్. పి. షేక్ షకీలా భాను చెప్పారు. విజిలెన్స్ అవగాహన వారం సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవినీతిని అరికడదాం - సమాజాన్ని కాపాడుదాం అనే అంశంపై ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన షకీలా భాను మాట్లాడుతూ అవినీతి నిర్మూలన మన అందరి బాధ్యత అని, నిజాయితీగా బతకడం అనే జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల పై వచ్చిన ఎటువంటి ఫిర్యాదు నైనా క్షుణ్ణంగా పరిశీలిస్తామని, పూర్తి వివరాలను సేకరించి నిజనిర్ధారణ చేస్తామన్నారు.

డి.ఎస్.పి. కే. రంగరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వారోత్సవాలను నిర్వహిస్తామని, ఉద్యోగులకు ఏసీబీ పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. అవినీతి కేసులో దొరికిన ట్లయితే ఉద్యోగం పోవడమే కాక కుటుంబ గౌరవం పోతుందని, సమాజంలో చులకన అయి పోతారని తెలిపారు. తమ విధి విధానాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని మసలుకోవాలి అన్నారు. వర్క్ షాప్ కు హాజరైన ఉద్యోగులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు కె.లక్ష్మణ మూర్తి, ఎస్ రమేష్, జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్. అలమండ గ్రామంలో పోలీస్ సిబ్బంది దాడులు

### - 2000 లీటర్ల నాటుసారా పులుపు స్వాధీనం



దేవరాపల్లి : మండలంలోని ఎమ్. అలమండ గ్రామంలో బుధవారం పోలీస్ సిబ్బంది నిర్వహించిన దాడుల్లో నాటుసారా అమ్మకందారులు తయారీదారుల పై పోలీస్ సిబ్బంది చేసిన మెరుపుదాడిలో రెండు వేల లీటర్ల నాటుసారా పులుపు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పి. నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, నాటుసారా విక్రయాలు, తయారీదారులు ను తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడులలో పోలీస్ సిబ్బంది ఎల్. రాము, వెంకట్రావు, తదితరులు ఈ దాడిలో పాల్గొన్నారు.

## భూ విరాళంపై విజయలక్ష్మికి గ్రామస్తులు మన్ననలు

దేవరాపల్లి : ప్రస్తుత రోజుల్లో గజం స్థలం కూడా కబ్జాకు గురయ్యాయి పోతుందేమో అంటూ పెన్సింగ్ లు చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించుకునే పరిస్థితుల్లో ఏకంగా వాసవి మాత దేవాలయం నిర్మించేందుకు మండలంలోని మునిడిపల్లి గ్రామానికి చెందిన రాయవరపు విజయలక్ష్మి తన భర్త వెంకునాయుడు జ్ఞాప కార్థం జన్మదిపేట జంక్షన్ ఆనందపురం వెళ్లే రోడ్డు లో సుమారు ఐదున్నర సెంట్ల భూమి శ్రీ వాసవి మాత దేవాలయం నిర్మాణం కొరకు భూమి విరాళంగా ఇవ్వడం పై గ్రామస్తులు, వాసవి క్లబ్ సభ్యులు అంతా ఆమెకు అభినందనల వెల్లువలు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సామూహిక రాయభార సభను జయప్రదం చేయండి

### ఫ్లెక్సీలను ప్రదర్శించిన భవన నిర్మాణ కార్మికులు..




పెద్దాపురం : అక్టోబర్ 31 వ తేదీన విజయవాడలో జరిగే సామూహిక రాయభార సభను జయప్రదం చెయ్యాలని కోరుతూ చంద్రమాంపల్లి సెంటర్ లో భవన నిర్మాణ కార్మికులు ఫ్లెక్స్ లు ప్రదర్శించారు. నవంబర్ 1వ తేదీన జరగాల్సిన సామూహిక సభకు ప్రభుత్వం బయపడి అనుమతులు రద్దు చేసారని, దీనితో ఒకరోజు ముందుగా అక్టోబర్ 31న సభ జరపతలపెట్టామని ఎ.పి.బిల్డింగ్ అధర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు అన్నారు. విజయవాడలో జరిగే భవన నిర్మాణ కార్మికుల సభకు చంద్రమాంపల్లి సెంటర్ నుండి భవన నిర్మాణ కార్మికులు పెద్దఎత్తున్న పాల్గోనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయ కులు మాగాపు నాగు, రేలంగి బుజ్జి, ఎమ్.శ్రీకాంత్, కె.నాగు, ఎమ్.కాశీ, ఆర్.వెంకట్రావు, దేవా, ఎమ్.శ్రీను, ఎ.వీర బాబు, ఎమ్.సత్తిబాబు, ఎమ్.సూరిబాబు, పాపేశ్వరరావు పాల్గొన్నారు.

## ములకలపల్లి సొసైటీ సమస్యలపై స్పందించిన జేసీ-టు



దేవరాపల్లి : మండలంలోని ములకలపల్లి సొసైటీలో ఇప్పటి వరకు సొసైటీ రైతులకు కేవలం యూరియా మాత్రమే అమ్మకాలు జరిపేవారు మని ములకలపల్లి సొసైటీ అధ్యక్షులు రొంగలి శంకర్రావు సెంట్రల్ బ్యాంక్ జనరల్ బాడీ సమావేశంలో జెసి-టు ఎమ్. వి. సూర్యకళ కు సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మా సొసైటీ లో విత్త నాలు అమ్మకాలు జరపాలని అలాగే డిసెంబర్ మొదటి వారం నుంచే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని లేదంటే దళారీ వ్యవస్థ మోజులోపడి రైతులు పూర్తిగా నష్టపోతున్నారని ఆమెకు వివరించామని. ఈ విషయమై స్పందించిన జేసీ- టు ములకలపల్లి సొసైటీ కు విత్తనాలు అలాగే డిసెంబర్ మొదటి వారం నుంచే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని డిసిబి సిఇఓ కు ఆదేశాలు జారీ చేశారు.

మా సొసైటీ కి ఈ రెండు సమస్యలను సకాలంలో ప్రవేశ పెట్టినట్లు అయితే మా రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన జేసీ-టు కి తెలియజేసినట్లు తెలిపారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు సందర్భంగా

### విశాఖ వేలి, సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూలు విద్యార్థులతో విజిలెన్స్ అవగాహన సదస్సు




విశాఖపట్నం : ఆదాయపు పన్నుల శాఖ ఆధ్వ ర్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 28 నుండి నవంబరు 2 వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవ గాహన వారోత్సవాల సందర్భంగా ఆదాయపు పన్ను అధికారులు విశాఖ వేలి స్కూలు మరియు సిల్వర్ వోక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులతో విజిలెన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశనుండి నిజాయితీ, నిబద్ధత అలవరచుకోవాలని సూచిం చారు. ఈ మేరకు విద్యార్ధులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆదాయపు పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.ఎ.టి.వి.కుమార్ మరియు ఆదాయపు పన్నుల శాఖ అధికారి కె.లలిత్‌కుమార్, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంచరపాలెం కస్తూరినగర్‌లో దారుణం

### - స్నేహం పేరుతో బాలికను వ్యభిచారం కూపంలోకి దింపిన యువకుడు
### - వైద్యుల ఫిర్యాదుతో వెలుగు చూసిన అత్యాచార ఘటన



కంచరపాలెం : జివియంసీ 35వ వార్డు కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి కస్తూరినగర్‌లో దారుణం చోటు చేసుకుంది. కస్తూరినగర్‌లో నివాసముంటున్న బాలిక ( 17 ) స్నేహితురాలిగా నమ్మకం కలిపించి వ్యభిచారంలో దింపిన వైనం కంచరపాలెం సంచలనం రేకేతించింది. అయితే వైద్యుల ఫిర్యాదుతో అత్యాచార ఘటన వెలుగు చూసింది .. ఘటనకు సంబందించి కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి. కంచరపాలెం కస్తూరినగర్ లో నివాసముంటున్న బాలిక (17) స్నేహితురాలికి మాయమాటలు చెప్పి వ్యభిచారం లోకి దింపిన జంట గత ఏడాది బాలికను స్నేహితురాలు పింకీ రాణి అలియాస్ జ్యోతి, ఆమె బాయ్ ఫ్రెండ్ చందు కలిసి మాయ మాటలు చెప్పి బాలికను అరకు తీసుకెళ్లారు. అక్కడ ఓ హొటల్ లో నాని అనే యువ కుడుతో వ్యభిచారం చేయాలని కత్తి చూపి పింకీ రాణి, చందు బెదిరించారు. అదే రోజు నాని నాలుగుసార్లు బాలిక పై అత్యా చారానికి పాల్పాడ్డాడు. తర్వాత కూడా వరుసగా బాలికను బెదిరిస్తూ బల వంతంగా జంట వ్యభిచారం చేయిం చారని బాలిక తన ఆవేదన వెళ్ల బుచ్చింది. ఇదిలా ఉండగా బాలిక గర్భం దాల్చడంతో అబార్షన్ నిమిత్తం యువకులు గర్భవతైన బాలికను కేజిహెచ్ తీసుకొని వెళ్లారు. పెళ్లి కాకుండా గర్భవతి కావడంపై కేజిహెచ్ వైద్యులు బాలికని నిలదిశారు.

వారి తీరుపై వైద్యులకు అనుమానం కలగడంతో కంచరపాలెం పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కంచరపాలెం పోలీసులు ఆమెను విచారి స్తున్నారు. కేసుకు సంబందించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ప్రస్తు తం వారు పరారీలో వున్నారని వారిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని కంచరపాలెం సిఐ కృష్ణారావు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గ్రేటర్‌లో గ్రేట్ మోసం..

### కోర్టులకే టోకరా వేస్తారా!? తస్మాత్ జాగ్రత్త .. సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతాం
### నకిలీ స్టాంపులు, ఆధార్ కార్డుల ముఠా గుట్టురట్టు .. 13 మంది అరెస్టు
### కేసును ఛేదించిన నగర పోలీసు కమిషనర్ ఆర్‌కె మీనా

విశాఖ క్రైం: గ్రేటర్ విశాఖలో నకిలీ ఆధార్ కార్డులు, కోర్టు స్టాంపు పేపర్లతో ఏకంగా న్యాయవ్యవస్థనే బురిడీ కొట్టించిన సంఘటన వెలుగు చూసింది. ఈ ఛీటింగ్‌పై దృష్టి సారించి ఈ వ్యవహారాన్ని నడుపుతున్న 13 మంది కేడీలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా కేసు వివరాలను పోలీసు కమిషనరేట్‌లో వివరిస్తూ ఇటీవల న్యాయమూర్తులను మోసగించి నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి స్టాంప్ పేపర్లతో కోర్టులో నేరస్తులకు జామీను ఇప్పిస్తున్న 13 మంది ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు పోలీసు కమిషనర్ మీనా తెలిపారు. ఈ విషయం కమిషనరేట్ పరిధిలోగల మహారాణి పేట పోలీసుల దృష్టికి వచ్చింది. ఈ ముఠా ఇప్పటి వరకు జిల్లా 2వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఇతర కోర్టులను నకిలీ స్టాంపులు, ఆధార్ కార్డులతో జామీను ఇప్పించి సాక్ష్యాలు, ఆధారాలు చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కేసు ఛేదించిన వారిలో డీసీపీ రంగారెడ్డి, ఈస్ట్ ఏసీపీ కులశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ గోవిందరావు, మహారాణిపేట సిఐ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కంకటాల వారి ఇంట సీమంతాల పంట



రావులపాలెం : ప్రముఖ వ్యాపార వేత్త, భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇంటర్నేషనల్ వైశ్య ఆఫ్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ కంకటాల వెంకటరత్నం స్వగృహంలో కన్నుల పండుగగా సీమంత వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక వేమనరెడ్డి కల్చరల్ ఫం క్షన్ హాలులో కంకటాల నాని తన కోడలు శ్రీలక్ష్మి సీమంత వేడు కలకు రాష్ట్ర పియుసి చైర్మన్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి విచ్చేసి దంప తులను ఆశీర్వదించారు. కాశిరెడ్డి, కర్రి సుబ్బా రెడ్డి, యలమర్తి శ్రీనివాస రావు, మానాప్రగడ సత్య వెంకట సుబ్బారావు, యలమర్తి రాంబాబు, వేణు గోపాల కృష్ణమూర్తి, నందం శ్రీలక్ష్మి తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.




# జగద్గురువులు జన్మదిన వేడుకలకు సర్వం సిద్ధం

- సర్వాంగసుందరంగా ముస్తాబైన శారదాపీఠ ప్రాంగణం
- దేశం నలుమూలల నుండి ధర్మపరిరక్షణ సమితి సభ్యుల రాక
- ఏపీ గవర్నర్, చీఫ్ సెక్రటరీ, డిప్యూటీ స్పీకర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు
- భక్తకోటి పర్వదినంగా శ్రీచరణుల జన్మదినోత్సవం



విశాఖ సిటీ : స్వధర్మ సంరక్షణే ఊపిరిగా సాగిపోతూ భారతీయ సనాతన సంస్కృతిని పరిరక్షిస్తున్న జగద్గురు శంకరాచార్య సంప్రదాయ విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి జన్మదినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఈ నెల 31 నాగుల చవితిన (నేడు) నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నేటి ఉదయం ఎనిమిదింటికి శారదాపీఠంలో శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహవచనం జరుగుతాయి. తొమ్మిదింటికి షణ్ముఖ శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి అభిషేకం చేస్తారు. అనంతరం రుద్రక్రమార్చన, అవాహంతీ హెమం, ఆయుష్యసమం జరుపుతారు. ఆ తర్వాత పాదపూజ, భిక్షావందనం నిర్వహిస్తారు. పదకొండు గంటలకు పూర్ణాహుతి పూర్తవుతుంది. సాయంత్రం పేద మహిళలకు వస్త్ర వితరణగా చీరలు అందజేస్తారు. అలాగే స్వామి పుట్టినరోజు ఉత్సవాల్లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు మధ్యాహ్న భోజనంగా పీఠం సమీపంలోని పోర్టు కళ్యాణ మండపంలో అన్నప్రసాద వితరణ జరుగుతుంది. సాయంత్రం నాలుగింటికి సామూహిక లలిత, విష్ణు సహస్ర నామపారాయణం భక్తి శ్రద్ధలతో సాగిస్తారు.

విశాఖ శ్రీ శారదాపీఠం, శ్రీ శారదాపీఠం ఛారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా ఈ కార్యక్రమాలను చేపడుత ున్నాయి. విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వీటిని పర్యవేక్షిస్తున్నారు. టీటీడీ తెలంగాణ సలహా మండలి (ఎల్ఏసి) వైస్ ప్రెసిడెంట్, దరువు మరియు కరణ్ కాన్సెప్ట్ యండీ కరణ్ రెడ్డి చెరుకు మరిన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

పూజ్యస్వామి వారి జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు కే.జి. హెచ్ లోగల ఆర్థోపెడిక్ వార్డులో రోగులకు వీల్ చైర్స్, వాకర్స్, దుపట్లు మరియు పళ్ళు పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎం.ఎల్.ఏ అన్నంరెడ్డి అధిప్ రాజు, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకట్రావు, కే.జి. హెచ్ సూపరింటెండెంట్ అర్జున్, ఆర్థో పెపడిక్ సర్జన్ ఆర్. శివానంద్ మరియు వానప్రస్థానం వృద్ధాశ్రమం స్థాపకులు రొబ్బి శ్రీనివాస్ (నివాస్) తదితరులు పాల్గొన్నారు. అలాగే మురళీనగర్ పట్టాభిరెడ్డి గార్డెన్స్‌లో ఉన్న వానప్రస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, చొక్కాకుల వెంకట్రావు, చొక్కాకుల గోవింద్ పళ్ళు మరియు భోజన ఏర్పాట్లు గావించటంతో పాటుగా మాధవధారలో గల శ్రీ మాధవ కళ్యాణ మంటపంలో వై.ఎస్.ఆర్.సి.పి సమన్వయకర్త కె.కె.రాజు పేదలకు దుప్పట్లు పంపిణి నిర్వహించారు.

## మహాస్వామి పుట్టినరోజును పురస్కరించుకుని పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ

### ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తకె..కె.రాజు



విశాఖ సిటీ : శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వారి పుట్టిన రోజును పురస్కరించుకుని బుధ వారం సాయంత్రం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో 39వ వార్డు మాధవస్వామి కళ్యాణ మండపంలో పేద ప్రజలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 39వ వార్డు అధ్యక్షురాలు పి. సునీత, రేయ్యి వెంకటరమణ, పైడి శ్రీను, పైడి ప్రతాప్, విశ్వనాదరాజు, నాంభాళ ఈశ్వరావు, నాంభాళ రాజేష్, శైలేష్, తిరుమలరావు, దమ యంతి, పి.చంద్రశేఖర్, సుమతి, రత్నం, వెంకట్, శరత్, సోనీ, రాధ, మాలతి, పార్టీ రాష్ట్ర పార్ల మెంట్, సిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





విశాఖ శారదాపీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వారి పుట్టిన రోజును పురస్కరించుకుని పేదలకు అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ చేస్తున్న చొక్కాకుల వెంకటరావు తదితరులు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



భీమునిపట్నం: మండల పంచాయతీ కార్మికులకు కనీస వేతనం పద్దెనిమిది వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.ఎస్.ఎన్ మూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేశారు. గత మూడు రోజులుగా పంచాయతీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని అందులో భాగంగా పంచాయతీ కార్మికులతో నేడు ఈ ధర్నా నిర్వహిస్తున్నామని సుప్రీం కోర్టు నిర్దేశించిన ప్రకారం పంచాయతీ కార్మికులకు కూడా కనీస వేతనం పద్దెనిమిది వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వసతులు కూడా కల్పించడం లేదని ఎంతో శ్రమతో వారు మురికి కాలువలను శుభ్రం చేస్తున్నారని వారికి నోస్ మాస్క్ లు గాని సబ్బులు గాని, చీపుర్లు ఏవీ సమకూర్చడం లేదని కేవలం ఐదు వేలు రూపాయల జీతానికి వారు పని చేస్తున్నారని వారి వేతనాలను పంచాయతీ ఆదాయంతో ముడిపెట్ట కూడదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్.ఎస్.ఎన్. మూర్తి , రవ్వ నర్సింగరావు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్స కోసం విద్యార్థికి ఆర్థిక సాయం



భీమునిపట్నం: స్థానిక మునిసిపల్ హై స్కూల్ ఆరవ తరగతి చదువుతున్న దాసరి ఆదిత్య కు తల్లిదండ్రులు లేకపోవడంతో నానమ్మ దాసరి. అప్పలకొండ దగ్గర ఉండి విద్యాభ్యాసం సాగిస్తున్నాడు. అతని చేతికి గాయమయి శస్త్ర చికిత్స చేయవలసి ఉండడంతో మునిసిపల్ హై స్కూల్ ఉపాధ్యాయులు నాలుగు వేల ఐదు వందల రూపాయల విరాళం ఆదిత్య వాళ్ళ నానమ్మ కి ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. సింహాచలం బుదవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నయీమ్ అన్సారీ, సుజాత కుమారి, ఎ. శ్రీనివాసరావు, వెంకట్రావు, అల్తి.రామక ృష్ణ, కె.టి.వి. లక్ష్మి, మరగడ.రామక ృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# విజిలెన్స్ అవేర్‌నెస్ వాక్

## ముఖ్య అతిథిగా హాజరైన నగర పోలీస్ కమిషనర్



విశాఖపట్నం: కేంద్ర నిఘా కమిషన్ పిలుపు మేరకు విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ మరియు డ్రేజ్జింగ్ కార్పొరేషన్ లు సంయుక్తంగా నిఘా వారోత్సవాలను నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా అవినీతి రహిత సమాజం కోసం ప్రజల్లో అవగాహన కల్పించే పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం అర్ కే బీచ్ వద్ద నిఘా అవగాహన వాక్ ను నిర్వహించారు.

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ డెప్యూటీ చైర్మన్ శ్రీ పి ఎల్ హరనాథ్ జెండా ఊపి వాక్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ శ్రీ అర్. కే మీనా, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ముఖ్య నిఘా అధికారి శ్రీ ప్రదీప్ కుమార్, సిబిఐ ఎస్పీ విమలదిత్య, శివ శంకర్, జాయింట్ కలెక్టర్, డీసీఐ మేనేజింగ్ డైరెక్టర్ త్రిపాఠి లు నిఘా అవగాహన వాక్ లో పాల్గొన్నారు. వాక్ అనంతరం విస్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్రదేశంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ లోగోను స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ హై స్కూల్ కు చెందిన 300 మంది చిన్నారులు పాల్గొన్నారు.

బీచ్ రోడ్డు లో ఉన్న సందర్శకులు, పోర్ట్, డీసిఐ ఉద్యోగులు, చిన్నారులతో పోర్ట్ ముఖ్య నిఘా అధికారి ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం యువకులు ఫ్లాష్ మాబ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా బీచ్ రోడ్డు లో నిఘా వారోత్సవాల పై అవగాహన పెంపొందించేలా బ్యానర్స్, ప్లే కార్డ్స్, పోస్టర్లను పోర్ట్ అధికారులు ఏర్పాటు చేశారు.

# నవంబర్ 3న ఛలో విశాఖ




విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యం హెచ్చుమీరుతుందని రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు,పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు శివశంకర్ రాష్ట్ర ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడివాడ గ్రామం లో భావన నిర్మాణ కార్మికులతో కలిసి ఇసుక కొరత పై నిరసన ర్యాలీ,ధర్నా నిర్వహించారు...ఈ సందర్భం గా ఆయన మాటడుతూ గత 5 నెలలు గా ఇసుక కొరత కారణం గా భావన నిర్మాణ కార్మికులు కూలిపనులు లేక వారి కుటుంబ సమేతం గా ఆకలితో అలమటిస్తున్నారన్నారు....ఈ రాష్ట్రం లో ఇసుక కొరతను స ృష్టించి....ఇసుక మాఫీసబ్వారా కోట్లాది రూపాయలు సంపాదించడానికి పెద్ద ఎత్తున కుట్ర జరుగుతుందన్నారు...దీనిపై ప్రభుత్వాన్ని నిలదీయడానికి నవంబర్ 3 న జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యం లో విశాఖ లో భారీ ఎత్తున భావన నిర్మాణ కార్మికులతో నిరసన ర్యాలీ చేపట్టబోతున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి కార్మికుడు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శివశంకర్ భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు సేనాపతి శేఖర్,శ్రీకాంత్,మధు,శ్రీను, సరిపల్లి రమేష్,రమేష్,మోటూరి సన్యాసినాయుడు, మామిడి శంకర్రావు మరికొంతమంది జనసైనికులు పాల్గొన్నారు.

# నీతి నియమాలే ఉద్యోగులకు రక్ష

## ఏసిబి అదనపు ఎస్పి షకీలా భాను





విశాఖపట్నం అక్టోబరు 30: ఉద్యోగులు నిజాయితీతో, నిబద్ధతతో విధులు నిర్వహించి నట్లయితే గౌరవం, కుటుంబానికి రక్షణ ఉంటుందని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అదనపు ఎస్. పి. షేక్ షకీలా భాను చెప్పారు. విజిలెన్స్ అవగాహన వారం సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అవినీతిని అరికడదాం - సమాజాన్ని కాపాడుదాం అనే అంశంపై ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన షకీలా భాను మాట్లాడుతూ అవినీతి నిర్మూలన మన అందరి బాధ్యత అని, నిజాయితీగా బతకడం అనే జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల పై వచ్చిన ఎటువంటి ఫిర్యాదు నైనా క్షుణ్ణంగా పరిశీలిస్తామని, పూర్తి వివరాలను సేకరించి నిజనిర్ధారణ చేస్తామన్నారు.

1961 నుండి అవినీతి నిరోధక శాఖ రాష్ట్రంలో పని చేస్తున్నదని, కేంద్రంలో సి.బి.ఐ. ఉంటుందని తెలిపారు. లంచగొండులను వల పన్ని పట్టుకోవడం (ట్రాపింగ్), ఆదాయానికి మించి ఉన్న ఆస్తులను జప్తు చేయడం చేస్తామన్నారు. డి.ఎస్.పి. కే. రంగరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వారోత్సవాలను నిర్వహిస్తామని, ఉద్యోగులకు ఏసీబీ పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. అవినీతి కేసులో దొరికిన ట్లయితే ఉద్యోగం పోవడమే కాక కుటుంబ గౌరవం పోతుందని, సమాజంలో చులకన అయి పోతారని తెలిపారు.

ఏ కారణం చేతనైనా అవినీతి బాట పడితే జీవితం అధోగతి పాలు అవుతుందన్నారు.

సేవా భావంతో విధులు నిర్వహించాలని అవినీతి జోలికి పోకూడదు అన్నారు. అంతేకాకుండా అవినీతి పరుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ విధి విధానాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని మసలుకోవాలి అన్నారు. వర్క్ షాప్ కు హాజరైన ఉద్యోగులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు కె.లక్ష్మణ మూర్తి, ఎస్ రమేష్, జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు విలువను జోడించండి

## పుస్తక పరిజ్ఞానంతో పాటు ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందాలి

### ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు



విశాఖపట్నం: విద్యార్థులు తమ విద్యకు మరింత విద్యను జోడించే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ' రోల్ ఆఫ్ పైల్స్ ఇన్ సాయిల్ రిటెన్షన్ ఇన్ డీప్ ఎక్సవేషన్స్ అండ్ డీప్ ఫౌండేషన్స్' అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నేటి తరంలో పుస్తక పరిజ్ఞానానికి పరిమితం కాకుండా ప్రత్యక్ష జ్ఞానాన్ని సైతం అందిపుచ్చుకోవాలని సూచించారు. ఇటువంటి సదస్సుల్లో నిపుణులు అందించే ప్రసంగాలు ఎంతో పరిజ్ఞానాన్ని కలిగిస్తాయన్నారు. విద్యార్థులు నిరంతరం తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడానికి దృష్టిసారించడం ఎంతో అవసరమన్నారు. టెక్విప్‌లో అందిస్తున్న నిధులతో విభాగ ఆచార్యులు కాలానుగుణంగా వర్తమాన అంశాలపై సదస్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ భారీ నిర్మాణాలు, భవనాల సంఖ్య నగరంలో పెరుగుతోందన్నారు. వీటినిర్మాణంలో అధిక పరిమాణం కలిగిన పైల్స్ వినియోగం ప్రాధాన్యతలను వివరించారు. నేల కోతను నిలుపు చేయడంలో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ఆధునిక సాంకేతికత వినియోగం, లాభదాయకతలను వివరించారు. ఐఐటి ముంబాయి సివిల్ ఇంజనీరింగ్ ఆచార్యులు బి.వి.ఎస్ విశ్వనాథం మాట్లాడుతూ ఇండియన్ జియో టెక్నికల్ సొసైటీ విశాఖ చాప్టర్ నిర్వహణలో 2020లో వార్షిక సదస్సును నిర్వహించడం మంచి పరిణామమన్నారు. సాయిల్ మెకానిక్స్ పితామహుడు కార్ట్ టర్జిగిని స్మరించుకుంటూ ప్రతీ సంవత్సరం సదస్సులు నిర్వహించడం ముదావహమన్నారు. విశాఖ నగరంలో ఇటీవల కాలంలో భారీ నిర్మాణాల సంఖ్య పెరుగుతోందన్నారు. సివిల్ ఇంజనీరింగ్ నిపుణులకు ఈ సదస్సు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు అబ్బులు, వజీర్ మహ్మద్,రామదాస్, బ్రిగేడియర్ కుమనన్, ఆచార్య డి.ఎస్.ఆర్ మూర్తి, జి.వి.ఆర్ శ్రీనివాస రావు, సి.వి.క్రిష్ణారావు, విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, వివిధ సంస్థల ప్రతినిధులు, నిపుణులు పాల్గొన్నారు.

## గోస్తనీనదిలో గుర్తుతెలియని మృతదేహం

భీమునిపట్నం: భీమిలి మండలం టి.నగరపాలెం వద్ద గోస్తనీనదిలో గుర్తుతెలియని మ ృతదేహం లభ్యమయినట్లు భీమిలి ఎస్.ఐ. ప్రసాద్ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి ఉదయం మ ృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎస్.ఐ. ప్రసాద్ ఆ ప్రాంతానికి చేరుకున్నారు. మ ృతుడి వయస్సు 40 ఏళ్ల లోపు ఉండి, ఎత్తు 5అడుగులు, చామనఛాయ రంగులో ఉన్నట్లు తెలిపారు. గ్రే కలర్ షర్ట్, ఆకుపచ్చ షర్ట్ మీద బ్రౌన్ కలర్ ఫేంట్ ధరించినట్లు తెలిపారు. మ ృతుడి జేబులో అలకనంద టౌన్ షిప్ ఓచర్,ఎస్.వి.ఆర్ ఇండస్ట్రీస్ టోకెన్ ఉన్నట్లు తెలిపారు. మ ృతుడు ఎవరనేది వివరాలు తెలియాల్సి ఉంది. ఎవరైనా తప్పిపోయిన వారు ఉంటే భీమిలి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరారు. మ ృతదేహాన్ని పంచనామా నిమిత్తం భీమిలి ఆసుపత్రికి తరలించారు. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఓక్రిడ్జ్ ఇంటర్‌నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



భీమునిపట్నం: తగరపువలస లో ఉన్న ఓ క్రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు 65 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చెస్ మరియు గోల్ఫ్ పోటీలు చాంపియన్ షిప్ సాధించారని ఓ క్రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ బిజూ బేబీ తెలిపారు. ఈ పోటీలు అనంతపూర్ జిల్లా సోమనాదపల్లి లో జరిగిన చెస్ పోటిలో విశాఖ పట్నం ఓ క్రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్ లో పదవతరగతి చదువుచున్నజిషిత దానమరి కి ఇంటర్ నేషనల్ చెస్ చాంపియన్ షిప్ సాధించిందని, అలాగే పన్నెండవ తరగతి చదువుచున్న శ్రేయ మాచిరాజు కి గోల్ఫ్ లో చాంపియన్ షిప్ సొంతం చేసుకుందని, వీళ్ళ తో పాటు అండర్ పదిహేడు విబాగం లో ఇంకో ఐదుగురు విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ తరుపున వెళ్లారని చెప్పారు. స్కూల్ ప్రిన్సిపాల్ బిజూ బేబీ మాట్లాడతూ ఈ ఇద్దరు విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా సమతుల్యత పాటిస్తూ మెరుగైన ఫలితాలు సాదిస్తున్నారని తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్ బిజూ బేబీ, ఉపాధ్యాయులు అబినందించారు.

# మొక్కలతోనే పూర్తిగా ఆరోగ్యం




విశాఖపట్నం: ప్లాస్టిక్ పూర్తిగా అరికట్టినాడే నిజమైన స్వచ్ఛమైన ఆరోగ్యం పొందగలమనీ స్వీగ్గి సంస్థ మార్కెటింగ్ హెడ్ రవికిరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆర్కే బీచ్‌లోని ఆరోగ్యంపై అవగాహన అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్లాస్టిక్ వాడడం వలన ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయనీ, గుండె జబ్బులు, హృద్రోగ కారమైన రోగాలు ప్రబలుతున్నాయనీ వీటిని అరికట్టాలంటే ప్రతీ ఒక్కరూ మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టాలన్నారు. వృద్ధులకు బిస్కెట్లు, గ్లూకో, తులసీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యూస్ అడ్వర్టైజింగ్ మేనేజింగ్ డైరక్టర్ సఫియా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు

## పరిష్కరించాలంటూ ఎం.పిడివో కార్యాలయం వద్ద ధర్నా




చోడవరం: గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న వివిధ రంగాల కార్మికులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. డి.వై.ఎఫ్.ఐ, జిల్లా కార్యదర్శి నాయుడు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడ్డూరు, దుడ్డుపాలెం, గంధవరం, ముద్దుర్తి, నర్సాపురం గ్రామాలకు చెందిన కార్మికులు పాల్గొని 18 వేలు వేతనం అమలు చేయాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, అర్హులైన వారికి సచివాలయాలలో ఉద్యోగాలు కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గంటాన గడ్డన్న, బర్నికాన పైడిబాబు, గొల్లవిల్లి నాగరాజు, మచ్చా పరదేశి, మునగపాక రమణ, పాచిల దేముడు, సి.హెచ్.అప్పారావు, రాపా నూకరత్నం, పి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు 2న జాతీయ చిత్రలేఖన ప్రదర్శన విజయవంతం చేయండి



చోడవరం: చోడవరం పట్టణంలోని ప్రేమ సమాజం భవనంలో నవంబరు 2,3 తేదీలలో జరిగే జాతీయ చిత్రలేఖన ప్రదర్శన విజయవంతం చేయాలని చోడవరం చిత్రకళానిలయం నిర్వాహకులు బొడ్డేడ సూర్యనారాయణ కోరారు. స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ అర్క్ స్వచ్ఛంధ సంస్థ, చోడవరం ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం ఆధ్వర్యంలో దాతల సహకారంతో జరిగే ఈ పోటీలకు దేశంలోని తమిళనాడు, బీహారు, అస్సాం, కేరళ, కర్ణాటక, ఢిల్లీ, రాజస్థాన్ ,తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలకు చెందిన చిత్రలేఖన ప్రదర్శనలు ఉంటాయని, సీనియర్, జూనియర్ విభాగాలలో పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు జరిగే ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేముడు మాష్టారు, ఆడమ్స్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ షెడ్యూల్‌లో నాన్ షెడ్యూల్డ్ గిరిజనులను చేర్చాలి



దేవరాపల్లి : నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్ లో చేర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న గిరిజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి హెచ్. రాజు ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. వాలాబు పంచాయతీలో బుధవారం బి. పేరయ్య అద్యక్షుతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వెంకన్న, రాజు మాట్లాడారు. జిల్లాలోని 280 గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్ లో చేర్చకుండ వదిలి పెట్టడం వలన ఏజన్సీ కి అనుకోని ఉన్న ,గిరిజన గ్రామాలు ,గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 760 గ్రామాలు ను ఐదవ షెడ్యూల్ చేర్చాలని ,2008 లో రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నాన్ షెడ్యూల్ గిరిజనులు యెక్క జాబితా ను వెంటనే సమర్పించాలని అదేశాలు ఇచ్చిన ,అప్పటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు మారిన గిరిజనులు యెక్క జాబితా ను సమర్పించకుండ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలువచ్చునప్పడు ,గిరిజన గ్రామాలును ఐదవ షెడ్యూల్ లో చేరుస్తామని ప్రకటనలు చేయడం, ఓట్లు వేసిన తరువాత తెప్ప తగలేయడం అన్న చందం గా పాలకులు ఉన్నారన్నారు.

ఐదవ షెడ్యూల్‌లో చేర్చక పోవడం వలన ఉద్యోగుల్లోను, ఉపాధి అవకాశాలు, ఐ టి డి ఎ ద్వారా వచ్చే సంక్షేమ పధకాలు స్కీములు ,జిఓ నెంబరు 3 డి ఎస్ సి అవకాశాలు కల్పించాల్పించక పోవడం ,భూ బదలాయింపు 1/70,చట్టంను అమలు చేయక పోవడం ,గిరిజనులు భూములు అన్యాక్రాంతం అవ్వటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనితో పాటు, పోడు బంజరు పారెస్టు భూములు కు పట్టాలు ఇవ్వక పోవడం ,గిరిజనేతరలతో సమానంగా చూడటం ,వలన తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ సమస్యలు అన్ని పరిష్కారం కావాలంటే ,,నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలు ను ,ఐదవ షెడ్యూల్ చేర్చడమే పరిష్కారం అని వారు పేర్కొన్నారు. వెంటనే ఏజెన్సీ ని ఆనుకోని ఉన్న నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలు ను ఐదవ షెడ్యూల్ లో చేర్చాలని సమావేశం లో ఏకగ్రీవం గా తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ,కె అచ్చన్న ,బి నాగేశ్వరరావు ,ఇరట గోపాలుడు ,దుప్పిదాసు ,పి. మహలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.



పుట్టిన రోజు జేజేలు
ఆధ్యాత్మిక సామ్యవా.. హైందవ ధర్మప్రబో
విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి
శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామికి నమో నమో...
D N Reddy B
Managing Director
Govind
ysrtuc
bsr pharma
expertise | passion | service




జన్మదినోత్సవ శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక షణ్మత స్థాపనాచార్య
జగద్గురు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారికి
జన్మదినోత్సవ శుభాకాంక్షలు
కొటాన రాము
మాజీ జెడ్‌పిటిసి సభ్యులు
వైఎస్ఆర్ సీపీ
విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు